కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : మంగళవారం, 14 మే 2024
సంపుటి: 14, సంచిక: 39, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఈవీఎంల భద్రతపై సుప్రియా సూలే ఆందోళన

**ఇవిఎంలు భద్రపరచిన గోడౌన్లలో సిసి టీవీలు స్విచ్ ఆఫ్**



**ముంబై మే13(నిఘా న్యూస్):** మహారాష్ట్రలోని బారామతి లోక్‌సభ నియోజకవర్గంలో ఈవీఎంల భద్ర తపై ఆ నియోజకవర్గం ఎన్‌సీపీ (ఎస్‌పీ) అభ్యర్థి సుప్రియా సూలే ఆందోళన వ్యక్తం చేశారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలు భద్రపరచిన గిడ్డంగిలో సోమవారం 45 నిమిషాల పాటు సీసీటీవీలను స్విచ్ఛాప్ చేశారని ఆమె *మిగతా2లో..*

## 190 స్థానాలకే... ఎన్డీయే కూటమి పరిమితం


**ఇండియా కూటమిదే ఆధిక్యమన్న మమత** 02




# కేఏ పాల్‌లా... కెసిఆర్ ప్రసంగాలు

## 336 సీట్లలో పోటీ చేస్తున్న బిజెపికి 400 సీట్లు ఎలా సాధ్యం

- కాంగ్రెస్ పాలనకు పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం
- 75 ఏళ్ల మోడీకి పదవి ఎలా ఇస్తారు
- ఇండియా కూటమి విజయం సాధిస్తోంది
- అసెంబ్లీ ఎన్నికలకు మించి కాంగ్రెస్ కు ఓట్లు వస్తాయి
- కొడంగల్‌లో కుటుంబ సమేతంగా ఓటేసిన రేవంత్
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి





**కొడంగల్ మే 13(నిఘా న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 33.5 శాతం ఓట్లు వచ్చాయని ఈ ఎన్నికల్లో అంతకు మించివస్తాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండమని తెలిపారు. బీజేపీ కూడా ఈ ఎన్నికలు మోదీ పాలనకు రెఫరెండం అని చెబుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఓటు *మిగతా2లో..*



## ఏపీలో జగన్ గెలుపు ఖాయం

**ముఖ్యమంత్రిని అని మరచిపోతున్న రేవంత్**

**ముఖ్యమంత్రి జగన్ తనకు సోదరుడి లాంటివాడు**

**ఓటేసిన కేటీఆర్ దంపతులు**



**హైదరాబాద్ మే 13(నిఘా న్యూస్):** పోలింగ్ స్టేషన్ల దగ్గర కరెంటు కోతలు లేకుండా ముగ్గురేసి అధికారులను పెట్టి ప్రభుత్వం చాలా కష్టపడుతోందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. జనరేటర్లను కూడా అందుబాటులో ఉంచారన్నారు. ఐదేండ్లకోసారి జరిగే ఈ ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయాలని కోరారు. దయచేసి అందరూ బయటికి వచ్చి పోలింగ్ లో పాల్గొనాలని విజ్ఞప్తి *మిగతా2లో..*

## పోలింగ్ బహిష్కరించిన గ్రామాలు

02

**తమ గ్రామాలను నిర్లక్ష్యం చేశారని నిరసన**





## సిఎం జగన్, మంత్రి విడుదలపై కేసు

**పోలింగ్ ప్రారంభమయ్యాక ఐవిఆర్ఎస్ కాల్స్**

**అమరావతి మే 13(నిఘా న్యూస్):** ఉదయం పోలింగ్ ప్రారంభమైన తర్వాత కూడా సీఎం జగన్ , మంత్రి విడుదల రజనీ పేరుతో *మిగతా2లో..*

## మా అమ్మపై... నాలుగేళ్లుగా అత్యాచారం

**వీడియో కాల్‌లో బెదిరించి**

**తన దుస్తులు విప్పించాడు**

02

**ప్రజ్వల్ రేవణ్ణపై మహిళ ఫిర్యాదు**

**సిట్ ఎదుట ప్రత్యక్ష వాంగ్మూలం**



## తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్

**భారీ బందోబస్తు మధ్య ఇవిఎంల తరలింపు**

**సిఇవో వికాస్ రాజ్ వెల్లడి**

**హైదరాబాద్ మే 13(నిఘా న్యూస్):** తెలంగాణలో ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగాయని రాష్ట్ర ఎన్నికల అధికారి(సీఈవో) వికాస్ రాజ్ వెల్లడించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తలేదన్నారు. మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు భారీగా వచ్చారని పేర్కొన్నారు. ఇంకా 13, 14 వందల పోలింగ్ స్టేషన్లో ఇంకా పోలింగ్ నడుస్తోందని తెలిపారు. ఉదయం నుంచి పోలింగ్ మంచిగా జరిగిందన్నారు. తెలంగాణలో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైందని అత్యధికంగా మెదక్‌లో 71.33 శాతం పోలింగ్ నమోదు కాగా అత్యల్పంగా హైదరాబాద్‌లో 39.17 శాతం పోలింగ్ నమోదైందని వెల్లడించారు. కేంద్ర ఆధ్వర్యంలో ఉండే యాప్‌లలో 415 ఫిర్యాదులు రాగా వేర్వేరు ప్రాంతాల్లో 38 ఎఫ్ఐఆర్‌లు *మిగతా2లో..*





## త్వరలో పెళ్లి చేసుకుంటాను

**రాయబరేలి ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ**

**లక్నో,మే13(నిఘా న్యూస్):** ఇక పెళ్లి చేసుకోక తప్పేలా లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఉత్తరప్రదేశ్ *మిగతా2లో..*

## ఏపి ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు

**తెనాలి, మాచర్ల, అనంతపురం ఘటనలపై ఇసి సీరియస్**

**తెనాలి వైకాపా అభ్యర్థి గృహనిర్బంధానికి ఆదేశం**

**పుంగనూరు ఎస్ఐ సస్పెన్షన్‌కు ఆదేశం**

**వైకాపా తీరుపై టిడిపి ఆగ్రహం.. ఇసికి కనకమేడల ఫిర్యాదు**



**అమరావతి మే 13(నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు హింసాత్మకంగా మారాయి. పలుచోట్ల వైకాపా శ్రేణులు దాడులుకు దిగాయి. గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా మాచర్ల, అనంతపురంలో జరిగిన సంఘటలను ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. దాడులకు పాల్పడిన వారిపై గృహనిర్బంధంతో పాటు కేసులు పెట్టాలని ఈసీ ఆదేశించింది. పుంగనూరులో నిందితులను వదిలేసిన ఎస్ఐని సస్పెండ్ చేయాలని ఆదేశించింది. ఎన్నికల సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని *మిగతా2లో..*

## బిజెపి అభ్యర్థి మాధవి లతపై కేసు

**పోలింగ్ బూతులో మహిళల బురఖా తొలగించి చూసిన వైనం**

**చింతమడకలో ఓటేసిన కెసిఆర్ దంపతులు**

**ఓటేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అభ్యర్థులు, సినీ ప్రముఖులు**



**హైదరాబాద్ మే13(నిఘా న్యూస్)** తెలంగాణ వ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 40.13 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. ఉదయం వాతవారణం కొంత ప్రశాంతంగా చల్లగా ఉండడంతో ఓటర్లు వెంటనే బయటకు వచ్చి ఓటేశారు. ప్రముఖులంతా *మిగతా2లో..*

## తాడిపత్రిలో ఎస్పీ వాహనంపైనే దాడి

**ఓటరుపై చేయి చేసుకున్న తెనాలి ఎమ్మెల్యే**

**జగన్ ఐదేళ్లుగా పెంచి పోషించిన రౌడీ మూకలు**

**హింసాత్మక ఘటనలపై చంద్రబాబు ఆగ్రహం**

02





## ఓటేసిన జగన్, చంద్రబాబు, బాలకృష్ణ

**ఇడుపులపాయలో షర్మిల దంపతుల ఓటు**

02

# కేఏ పాల్‌లా... కెసిఆర్ ప్రసంగాలు

(మొదటిపేజీ తరువాయి)

హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్‌లో కుటుంబసమేతంగా సీఎం రేవంత్ ఓటేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ అసెప్టెంబర్ 17, 2025తో మోదీ 75 ఏళ్లు నిండుతాయని ఏజ్ లిమిట్ అమలు చేస్తే ఎవరు ప్రధాని అనేది బీజేపీ తేల్చుకోవాలని హితవుపలికారు. దేశంలో ఇండియా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని స్పష్టం చేశారు. మ్యాజిక్ ఫిగర్ రాకపోతే బీజేపీ, ఎన్డీఏకు దేశంలో మద్దతు ఇవ్వడానికి ఎవరూ సిద్ధంగా లేరని సీఎం వెల్లడించారు. బీజేపీ 336 సీట్లలో మాత్రమే పోటీ చేస్తోందని.. 400 సీట్లు ఎట్లా సాధ్యమని ప్రశ్నించారు. 13 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు పీఎంగా పని చేసిన మోదీ భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అర్థం చేసుకోలేదని విమర్శించారు. దేశంలో మతపరమైన రిజర్వేషన్లు లేవన్నారు. సామాజికంగా వెనుకబడిన వారికి మాత్రమే దేశంలో రిజర్వేషన్లు అమలులో ఉన్నాయని తెలిపారు. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ఏపీలో ఎన్డీఏ కూటమి ఎందుకు చెప్పడంలేదని నిలదీశారు. దేశ ప్రజలకు మోదీ మాయమాటలు చెబుతున్నారని మండిపడ్డారు. ఇండియా కూటమి పేరుతో తాము ప్రజలను ఓట్లు



అడుగుతోంటే మోదీ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోంద న్నారు. ఎవరు నామ్ దార్.. ఎవరు కామ్ దార్ దీన్నిబట్టి తెలుస్తోందన్నారు. ఎవరు అట్టడుగు వర్గాల ప్రజల కోసం పని చేస్తున్నారో చర్చకు సిద్ధమని అన్నారు. దేశంలో మోదీ వ్యతిరేక వేవ్ నడుస్తోందని.. మోదీ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడినా చర్యలు లేవన్నారు. నవనీత్ కౌర్ 15 సెకన్ల కామెంట్స్‌పై చర్య లు లేవని మండిపడ్డారు. బీజేపీ నేతలపై ఎంహెచ్ఏ కంప్లైంట్ చేయదని ప్రశ్నించారు. కానీ ఒక వీడియో వైరల్ కేసులో తమపై ఎంహెచ్ఏ రంగంలోకి దిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దర్యాప్తు ఏజెన్సీలను బీజేపీ దుర్వినియోగం చేస్తుందనడానికి ఇది నిదర్శనమన్నారు. బీజేపీ వాషింగ్ మెషిన్‌లో చేరగానే కొందరు నాయకుల అవినీతి మరకలు తొలగిపోయా అంటూ ఎద్దేవా చేశా రు. కాంగ్రెస్‌కు ఆదాని, అంబానీ డబ్బులు ఇస్తున్నారన్న మోదీని ఒక్కటే అడుగుతున్నా.. ఈడీ, సీబీఐ, ఐటీ అధికారులను పంపి ఆదానీ, అంబానీల ఆఫీసులపై, ఇళ్లల్లో సోదాలు నిర్వహించాలన్నారు. మోదీ ఆరోపణలు నిజమైతే ఎందుకు వారిపై చర్యలు తీసుకోవడం లేదని అడిగారు. రైతు బంధు ఎలా ఇచ్చామో పంద్రాగస్టులో గా రైతు రుణమాఫీ చేసి తీరుతామని మరోసారి స్పష్టం చేశారు. రుణమాఫీ ఏమీ అసాధ్యమైన టాస్క్ కాదన్నా రు. పార్లమెంట్ ఎన్నికలు తమ వంద రోజుల పాలనకు రెఫరెండమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలను దెబ్బతీసి పెట్టుబడులను గుజరాత్‌కు తరలించుకుపోవాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. యూపీ పరిస్థితిని తెలంగాణలో తీసుకురావాలని ప్రయత్నిస్తోందన్నారు. కేసీఆర్‌పై తనకు సానుభూతి ఉందన్నారు. మానసిక ఒత్తిడితో, నిరాశతో భావోద్వేగంతో ఆయన ప్రకటనలు చేస్తున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ కూడా కేఏపాల్ లాగే మాట్లాడుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ విసిరారు.

## ఈవీఎంల భద్రతపై సుప్రియా సూలే ఆందోళన

(మొదటిపేజీ తరువాయి)

ఆరోపించారు. బారామతి నియోజకవర్గంలో సుప్రియా సూలేపై ఆమె కజిన్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ భార్య సునేత్రా పవార్ పోటీ చేస్తున్నారు. బారామతి లోక్‌సభ ఎన్నికల పోలింగ్ తర్వాత ఈవీఎంలు ఉంచిన గోదాములో సీసీటీవీలను సోమవారం ఉదయం 45 నిమిషాలు నిలిపేశారు. ఈవీఎంలు భద్రపరిచిన గోదాములో ఈ పరిణామం చోటు చేసుకోవడం అనుమానాస్పదంగా ఉంది. ఇది అతి పెద్ద భద్రతా లోపం' అని సుప్రియా సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ఎన్నికల ప్రతినిధులను, అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించినా సంతృప్తికరమైన జవాబు రాలేదని, ఈవీఎంలు ఉంచిన ప్రాంతంలో టెక్నీషియన్లు కూడా అందుబాటులో లేరని ఆమె తెలిపారు. ఈవీఎంల స్ట్రోక్ స్టేటస్‌ను తెలుసుకునేందుకు తన ఎన్నికల ప్రతినిధులకు కూడా అనుమతించలేదని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ వెంటనే దీనిని పరిగణనలోకి తీసుకుని సీసీటీవీ ఫుటేజ్ కాకపోవడానికి కారణాలను వెల్లడించాలని ఆమె కోరారు. ఈ ఘటనకు కారణమైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, ఈవీఎంలు ఉంచిన ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములోని సీసీటీవీ కెమెరాలు ఉదయం 10.30 గంటల నుంచి 11.15 నిమిషాల వరకు స్విచ్చాఫ్ అయినట్లు సుప్రియా ఎన్నికల ప్రతినిధి లక్ష్మీకాంత్ ఖబియా తెలిపారు. సీసీటీవీలు 24 గంటలూ పనిచేస్తాయని ఎన్నికల అధికారులు చెప్పారని, తమ ప్రతినిధులు అక్కడే ఉంటూ పరిస్థితిని ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని ఖబియా చెప్పారు. అయితే సోమవారం సీసీటీవీలు 45 నిమిషాల పాటు నిలిపివేసినట్లు తమకు సమాచారం వచ్చిందని, పోలీసుల దృష్టికి ఈ విషయం తీసుకెళ్లడంతో పాటు, బారామతి రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదును అందజేస్తున్నామని అన్నారు. కాగా, గోదాము ఆవరణలో ఎలక్ట్రిక్ పనుల కారణంగా స్వల్పవ్యవధి పాటు కెమెరాల కేబుల్‌ను తొలగించినట్లు ఎన్నికల అధికారులు వివరణ ఇచ్చారు. దీనిపై బారామతి రిటర్నింగ్ అధికారి కవిత ద్వివేది మాట్లాడుతూ, ఎన్‌సీపీ (ఎస్‌పీ) పార్టీ ఫిర్యాదుపై విచారణ చేశామని, గోదాములోని ఒక కేబుల్‌ను ఎలక్ట్రీషియన్ తొలగించడంతో డిస్‌ప్లే యూనిట్ షట్‌డౌన్ అయినట్లు తెలిసిందని చెప్పారు.

## మా అమ్మపై... నాలుగేళ్లుగా అత్యాచారం

**బెంగళూరు మే13(నిఘా న్యూస్):** లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వ్యవహారంపై సిట్ దర్యాప్తును ముమ్మరం చేసింది. లైంగిక వేధింపులకు సంబంధించి ఫిర్యాదు చేసిన ఓ మహిళ హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ సంబంధించి షాకింగ్ విషయాలను బయటపెట్టింది.తన తల్లిపై నాలుగైదేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు ఆ మహిళ ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించాడని తెలిపింది. 'ఆయన మా అమ్మ ఫోన్‌కు కాల్ చేసి.. వీడియో కాల్‌లో మాట్లాడాలని నన్ను బలవంతం చేసేవాడు. నా దుస్తులు విప్పాలని అడిగేవాడు. నేను అందుకు నిరాకరిస్తే నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ప్రజ్వల్, హెచ్‌డీ రేవణ్ణ తన తల్లిపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆమె తెలిపింది. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగిస్తానని బెదిరించి తనపై, తన తల్లిపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపించింది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని.. కేవలం ముగ్గురు మాత్రమే వారి దారుణాలను బయటపెట్టారని చెప్పింది. ఈ ఘటన అనంతరం తమ భూమిని కూడా బలవంతంగా అమ్ముకోవాల్సి వచ్చిందని ఆ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంలో ఇప్పటి వరకూ ప్రజ్వల్ రేవణ్ణ, ఆయన తండ్రిపై మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. హెచ్‌డీ రేవణ్ణను అదుపులోకి తీసుకున్న పోలీసులు మే 14 వరకు జ్యుడిషియల్ కస్టడీకి తరలించారు. మరోవైపు ప్రజ్వల్ ఈ ఘటన వెలుగులోకి వచ్చిన మొదట్లోనే దేశం విడిచి పారిపోయిన సంగతి తెలిసిందే.

## ఓటేసిన జగన్ చంద్రబాబు బాలకృష్ణ



**అమరావతి మే 13(నిఘా న్యూస్):** ఎపిలో పలువురు ప్రముఖులు ఉదయమే ఓటు వేశారు. అమరావతిలో చంద్రబాబు సతీమసమేతంగా ఓటేశారు. అలాగే పులివెందులలో జగన్ దంపతులు ఓటేశారు. ఇడుపులపాయలో షర్మిల ఓటేశారు. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు కూడా ఓటేశారు. పవన్ కళ్యాణ్ మంగళగిరిలో ఓటేశారు. హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. తన సతీమణి వసుంధరతో కలిసి ఆయన ఓటు వేశారు. హిందూపురంలోని ఓ పోలింగ్ కేంద్రంలో వారు తమ ఓటును వినియోగించుకున్నారు. అనంతరం పోలింగ్ కేంద్రం బయట బాలకృష్ణ దంపతులు తమ వేళ్లకు ఉన్న సిరా గుర్తులను చూపించారు. నటుడు బాలకృష్ణ ప్రస్తుతం హిందూపురం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. టీడీపీ అభ్యర్థిగా ఆయన మరోసారి అక్కడి నుంచే బరిలో నిలిచారు. ఏపీలో పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దంపతులు సోమవారం ఓటు హక్కును వినియోగింజుకున్నారు. కడప పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న షర్మిల, భర్త అనిల్‌తో కలిసి ఇడుపులపాయ లోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నాయకులు దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడుతూ ఓటర్లను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రైల్వేకోడూరులో వైసీపీ అభ్యర్థిపై చర్యలు తీసుకోవాలని ఈసీని కోరారు. అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అధికారులు, పోలీసులు నిస్వార్థంగా పనిచేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవా లసిన బాధ్యత ఉందని కోరారు. బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి ఓటేశారు.

## ఎపి ఎన్నికల్లో హింసాత్మక ఘటనలు

(మొదటిపేజీ తరువాయి)

తెలుగుదేశం పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈమేరకు తెదేపా అధినేత చంద్రబాబు రాసిన లేఖతో పాటు మరో 11 ఫిర్యాదులను మాజీ ఎంపీ కనక మేడల రవీంద్ర కుమార్ ఈసీకి అందజేశారు. ఉదయం నుంచి రాష్ట్రంలో 120కి పైగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. తెనాలి వైకాపా అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్‌పై ఎన్నికల సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. వెంటనే ఆయన్ను అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించింది. పోలింగ్ పూర్తయ్యే వరకు శివకుమార్‌ను గృహనిర్బంధంలోనే ఉంచాలని పేర్కొంది. పోలింగ్ కేంద్రం లో శివకుమార్ క్యూలైన్‌లో వెళ్లకుండా నేరుగా వెళ్లడంపై ఓటరు అభ్యంతరం చెప్పారు. దీంతో ఆగ్రహానికి గురైన శివకుమార్.. ఓటరు చెంపపై కొట్టారు. వెంటనే ప్రతిఘటించిన ఓటరు.. వైకాపా అభ్యర్థి చెంప చెళ్లుమని పించారు. అనంతరం శివకుమార్ అనుచరులు ఓటరుపై విచక్షణారహితంగా దాడికి దిగారు. ఈ ఘటన ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో చర్యలు తీసుకుంది. ఈ క్రమంలో ఇసికి టిడిపి ఫిర్యదు చేసింది.

ఉదయం నుంచి ఏపీలో 120కి పైగా హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయని తెదేపా మాజీ ఎంపీ కనక మేడల రవీంద్రకుమార్ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. పోలింగ్ వేళ శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని తెలిపారు. ఈమేరకు తెదేపా అధినేత చంద్రబాబు రాసిన లేఖతో పాటు మరో 11 ఫిర్యాదులను కనకమేడల ఈసీకి అందజేశారు. అనంతరం ఆయన విరీడియాతో మాట్లాడుతూ 'అన్ని చోట్లా వైకాపా నేతలు హింసకు పాల్పడుతున్నారు. తెదేపా కార్యకర్తలు, ఏజెంట్లు, నేతలపై దాడి జరుగుతున్నా పోలీసులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారు. అధికార పార్టీ నేతలకు సహకరిస్తున్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వైకాపా అభ్యర్థులు, నేతలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు. తెనాలి, తాడిపత్రి, నరసరావుపేట వైకాపా అభ్యర్థులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. పల్నాడు, తాడిపత్రి, పులివెందుల సహా పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు జరిగాయి. ఎన్నికల సమయంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని ఈసీ దృష్టికి తీసుకెళ్లాం. పలుచోట్ల పోలింగ్ నిలిపివేయడం దారుణం. ఈవీఎంలు ధ్వంసం చేసి, పలు చోట్ల ఓట్లు వేయకుండా ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారు. శాంతిభద్రతల పరిణామాలు, ఓటింగ్ తీరు ఆందోళన కలిగిస్తోంది. హింసాత్మక ఘటనలు జరిగిన ప్రాంతాల్లో మరోసారి పోలింగ్ నిర్వహించాలని కోరాం అని కనకమేడల తెలిపారు.

## తాడిపత్రిలో ఎస్పీ వాహనంపైనే దాడి

**అమరావతి మే13 (నిఘా న్యూస్):** ఏపీలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల పోలింగ్ వేళ పలుచోట్ల వైకాపా శ్రేణులు రెచ్చిపోవడం పై తెదేపా అధినేత చంద్రబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. నేటి పోలింగ్‌లో వైకాపా హింస ఎంత వరకు వెళ్లిందంటే, కనీసం పోలీసులకు కూడా రక్షణ లేకుండా పోయింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనం పైనే దాడి చేయడం తాడిపత్రి టీడీపీ అభ్యర్థి అస్మిత్ రెడ్డిపై దాడికి దిగడం, వైసీపీ హింసా రాజకీయాలకు పరాకాష్ఠ. జగన్ ఐదేళ్లుగా పెంచి పోషించిన రౌడీ మూకలు ఈరోజు తమ దాడుల ద్వారా ప్రజల్లో భయం పుట్టించి పోలింగ్ శాతాన్ని తగ్గించడం ద్వారా లబ్ది పొందే కుట్ర చేస్తున్నా రు. ప్రజలారా ఈ కుట్రను మీరే తిప్పికొట్టాలి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజలందరూ నిర్భయంగా తరలివచ్చి ఓటు వేయాలి. అత్యధిక ఓటు శాతంతో హింసా రాజకీయానికి ముగింపు పలకాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఇకపోతే రాష్ట్రంలో ఓటరు చైతన్యం వెల్లివిరిసిందని, ఉదయం 7గంటల నుంచే పెద్ద సంఖ్యలో పోలింగ్ బూత్‌లకు తరలి వచ్చి ఓట్లు వేసిన వారికి తెదేపా అధినేత చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పుడు సాయంత్రం 5 గంటలైంది ఉదయం 7 గంటలకు ఎంత పెద్ద ఎత్తున ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఉన్నారో.. పోలింగ్ ముగిసే ఈ సమయంలో కూడా అంతే ఉత్సాహంగా ఓట్లు వేస్తున్నారు. ప్రజలు ఓటింగ్‌పై ఇంత ఉత్సాహం చూపడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామం. ఆ వర్గం ఈ వర్గం అని తేడా లేకుండా అందరూ వచ్చి ఓటేస్తున్నారు. అన్ని ప్రాంతాల్లో అదే జోరు కనిపిస్తోంది. మాచర్ల, నరసరావుపేట వంటి చోట్ల ఓటమి భయంతో వైకాపా హింసకు పాల్పడింది. తాడిపత్రిలో ఏకంగా ఎస్పీ వాహనం పైనే వైకాపా గూండాలు దాడి చేశారు. నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, అసెంబ్లీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు వాహనాలపై దాడికి పాల్పడ్డా రు. మరోవైపు తెనాలిలో వైకాపా ఎమ్మెల్యే ఓటరుపై చేయి చేసుకున్నారు. ఈ స్థాయిలో హింస జరిగినా ప్రజలు ఎక్కడా వెనక్కి తగ్గలేదు. ఇంకా పోలింగ్ కేంద్రాలకు వస్తూనే ఉన్నారు. ఈ చైతన్యం, ఈ సంకల్పం చూస్తుంటే.. ఈ రోజు రాత్రి వరకు కూడా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోందని అన్నారు. కచ్చితంగా ఓటు వేయాలనే ప్రజల ఈ సంకల్పం రాష్ట్రానికి మేలు చేస్తుంది. గత ఎన్నికల్లో 80 శాతం ఓటింగ్ జరిగింది. ఇప్పుడున్న జోరు చూస్తే 85 శాతంపైగా పోలింగ్ జరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ పరిణామాన్ని కూటమి స్వాగతిస్తోంది. సాయంత్రం 6 గంటలలోపు క్యూ లైన్‌లో ఉండే ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం ఉంటుంది. దీన్ని సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరు తమ తీర్పును ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నా. నేటి వీరీ ఓటు.. రేపటి వీరీ భవితకు బంగారు బాట అవుతుంది. స్వేచ్ఛ, స్వాతంత్రం కనీస హక్కులతో కూడిన గౌరవప్రదమైన జీవితాన్ని వీరీకు అందించేది ప్రజాస్వామ్యం. ఆ ప్రజాస్వామ్యాన్ని వీరీ ఓటుతో కాపాడండని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో ప్రశాంతంగా పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

నమోదయ్యాయన్నారు. 225 ఫిర్యాదులు సీ విజిల్ యాప్ ద్వారా వచ్చాయన్నారు. భారీ బందోబస్తుతో స్ట్రాంగ్‌రూమ్ ఈవీఎంలను భద్రపరుస్తామన్నారు. ఈవీఎంలలో సమస్య వస్తే వెంటనే రీప్లేస్ చేశామని సాయంత్రం ఐదు గంటలకు వచ్చిన పోలింగ్ శాతం అంచనానే అంటూ సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. రాత్రి 7 గంటల తర్వాత ఖచ్చితమైన పోలింగ్ శాతం వస్తుందని మంగళవారమే పూర్తి పోలింగ్ శాతం వస్తుందని చెప్పారు. ఇప్పటి వరకు 330 కోట్లు సీజ్ చేశామన్నారు. 44 కౌంటింగ్ కేంద్రాలు ఉన్నాయని జనరల్ అబ్జర్వర్స్ ఇచ్చే నివేదిక మేరకు ఎక్కడైనా రీపోలింగ్ అవసరమా లేదా నిర్ణయిస్తామన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా చాలా పోలింగ్ కేంద్రాల్లో ప్రజల స్వచ్ఛందంగా ఓటు వేయడానికి వచ్చారన్నారు. ఎక్కువ పోలింగ్ కేంద్రాల్లో భారీ సంఖ్యలో క్యూలైన్లో ఓటర్లు ఉన్నారన్నారు. ఆదివారం మధ్యాహ్నం వర్షం కారణంగా పోలింగ్ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి చేరడానికి కొంత ఆలస్యమైందని తెలిపారు. వర్షం కురిసినప్పటికీ ఎక్కడా ఇబ్బంది లేకుండా పోలింగ్ సిబ్బంది సరైన సమయానికి పోలింగ్ను స్టార్ట్ చేశారన్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి తమ ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఎక్కడైనా సమస్య ఉంటే 1950కి ఫిర్యాదు చేయాలన్నారు. 70 శాతం పోలింగ్ నమోదవుతుందని ఆశిస్తున్నట్లు సీఈవో వికాస్ రాజ్ పేర్కొన్నారు. కొన్ని చోట్ల వర్షాల వల్ల నిర్మల్,ఆదిలాబాద్,ఆసిఫాబాద్‌లో ఇబ్బందులు వచ్చాయన్నారు. 12 శాతం ఈవీఎంలు ఆలస్యంగా వెళ్లాయన్నారు. పరిస్థితి అంతా అదుపులోనే ఉందని తెలిపారు. తెల్లవారుజామున 5:30 గంటలకే మాక్ పోలింగ్ జరిగిందని.. 7 గంటలకు పోలింగ్ స్టార్ట్ అయిందని తెలిపారు. లా అండ్ ఆర్డర్ బాగుందన్నారు. ఈవీఎంలు కొన్ని చోట్ల మొరాయించాయన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వీరీద ఫిర్యాదును చెక్ చేస్తామని సీఈవో వికాస్ రాజ్ వెల్లడించారు. తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గంలో పోలింగ్ జరిగింది. అతి సమస్యాత్మక నియోజకవర్గాల్లో సాయంత్రం 4 గంటలకే పోలింగ్ ముగియగా.. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో 5 గంటలకు ముగిసింది. అక్కడక్కడ చెదురు ముదురు ఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది. తెలంగాణలో 61.66 శాతం పోలింగ్ నమోదైంది. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో పోలింగ్ సాయంత్రం 4 గంటలకే ముగిసింది. తెలంగాణ రాష్ట్రంలోని 5 లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని 13 అసెంబ్లీ సెగ్మెంట్లలో సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన ఆసిఫాబాద్, సిర్పూర్, చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, భూపాలపల్లి, ములుగు, భద్రాచలం, పినపాక, ఇల్లందు, అశ్వరావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ముగిసింది.

## బిజెపి అభ్యర్థి మాధవి లతపై కేసు

(మొదటిపేజీ తరువాయి)

ముందే వచ్చి ఓటేశారు. చింతమడకలో కెసిఆర్, రామ్‌నగర్‌లో దత్తాత్రేయ, జూబ్లీహిల్స్‌లో సినీ ప్రముఖులు, కొడంగల్‌లో సిఎం రేవంత్ రెడ్డి, ఆయా ప్రాంతాల్లో మంత్రులు, అభ్యర్థులు ఓటేశారు. ప్రజలు కూడా గతంతో పోలిస్తే కొంత ఆసక్తిగా ముందుకు వచ్చారు.

రాష్ట్ర వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది. మంత్రులు తమ నియోజకవర్గాల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఖమ్మం జిల్లా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నల్లొండలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పొన్నం ప్రభాకర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఓటు అనేది సామాన్యుల స్వరమని పాలకులని ప్రశ్నించేందుకు తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని నేతలు సూచించారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవాలంటే మతతత్వానికో, ప్రాంతీయతత్వానికో, కులతత్వానికో, ఇతరాత్ర ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని కోరారు. కేంద్రమంత్రి, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై సీఈవో వికాస్ రాజ్‌కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు చేసింది. ఓటు వేసిన అనంతరం వీరీడియాతో మాట్లాడుతూ ప్రధాని మోదీ పేరును ప్రస్తావించడంపై కాంగ్రెస్ అభ్యంతరం తెలిపింది. పోలింగ్ రోజు వ్యక్తుల పేర్లు ప్రస్తావించడం కోడ్ ఉల్లంఘన కిందకు వస్తుందని కాంగ్రెస్ ఫిర్యాదు చేసింది. కిషన్ రెడ్డిపై ఉల్లంఘన కేసు నమోదు చేయాలని ఈసీని కాంగ్రెస్ కోరింది. కాగా సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ పక్రియ ప్రశాంతంగా జరుగుతోంది.ఉదయం పోలింగ్ ప్రారంభమైనప్పటి నుంచే పోలింగ్ కేంద్రాలకు ఓటర్లు భారీగా చేరుకుంటున్నారు. ఎండలు, వర్షం భయం కారణంగా త్వరగా



ఓటేస్తే మంచిదని అభిప్రాయపడుతున్న జనాలు.. పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుంచే బారులు తీరారు. సినీ, రాజకీయ ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ పరిధిలో మెగాస్టార్ చిరంజీవి, అల్లూ అర్జున్, ఎన్టీఆర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు దంపతులు, ఇతర ప్రముఖులంతా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్టీఆర్, అల్లూ అర్జున్, చిరంజీవి దంపతులు, డైరెక్టర్ తేజ ఇతర ప్రముఖులు ఉదయాన్నే పోలింగ్ కేంద్రాని చేరుకుని ఓటు వేశారు. ఇకపోతే ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో మధ్యాహ్నం ఒంటి గంట వరకు 50.18 శాతం, నాగర్‌కర్నూల్ పరిధిలో 45.88 శాతం, జహీరాబాద్ పరిధిలో 50.71 శాతం, భువనగిరిలో 46.49, చేవెళ్లలో 34.56 శాతం, హైదరాబాద్‌లో 19.37 శాతం, కరీంనగర్‌లో 45.11 శాతం, ఖమ్మంలో 50.63 శాతం, మహబూబాబాద్‌లో 48.51, మహబూబ్‌నగర్‌లో 45.84 శాతం, మెదక్‌లో 46.72 శాతం, మల్కాజ్‌గిరి పరిధిలో 27.69 శాతం, నల్లగొండలో 48.48 శాతం, నిజామాబాద్‌లో 45.67 శాతం, పెద్దపల్లిలో 44.87 శాతం, సికింద్రాబాద్‌లో 24.91, వరంగల్ పరిధిలో 41.62 శాతం పోలింగ్ నమోదైంది. హైదరాబాద్‌లో 20 శాతం పోలింగ్ నమోదైనట్లు సీఈవో వికాస్ రాజ్ ఉదయం 9గంటల ప్రాంతంలో తెలిపారు. ఓటర్ స్లిప్పులు పరిశీలించడం కోడ్ ఉల్లంఘన కిందకే వస్తుందని చెప్పారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై కేసు నమోదు చేశామని. సీఎం రేవంత్ పై వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేస్తున్నామని అన్నారు. తెలంగాణలో పోలింగ్ ప్రశాంతంగా సాగుతుందని ఒంటిగంట వరకూ రాష్ట్రవ్యాప్తంగా 40 శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. కొన్ని నియోజకవర్గాల్లో 50 శాతం ఓటింగ్ నమోదైనట్లు చెప్పారు. హైదరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ కేంద్రాల్లో మహిళల బురఖా తొలిగించి పరిశీలించడంపై అభ్యంతరం తెలిపారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. జనగామలో పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత నెలకొంది. యువజన కాంగ్రెస్ నేత ప్రశాంత్ రెడ్డి పోలింగ్ సరళి చూసేందుకు రాగా.. బీఆర్ఎస్ ఏజెంట్ అభ్యంతరం తెలిపారు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఎమ్మెల్యే పల్లా రజాఏశ్వర రెడ్డి అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఇరువర్గాలను పోలీసులు చెదరగొట్టారు.తెలంగాణలో పోలింగ్ పక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట వరకూ 40 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కుటుంబంతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని రామ్ నగర్ లో ఉన్న జీవి హైస్కూల్ పోలింగ్ బూత్ నెంబర్ 234 లో తమ ఓటు వేశారు. అనంతరం ఆయన వీరీడియాతో మాట్లాడుతూ, ఇక్కడకు వచ్చి ఓటు వేయడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా ముఖ్యమని, ఓటుతో మార్పు తేవచ్చని అన్నారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి మరింత బలం చేకూర్చాలని కోరారు.

## త్వరలో పెళ్లి చేసుకుంటాను

(మొదటిపేజీ తరువాయి)

రాయ్‌బరేలీలో లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాహుల్ గాంధీ రెండు పార్లమెంట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగిన విషయం తెలిసిందే. కేరళ వయనాడ్ ఎంపీ స్థానం మరోసారి పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం అక్కడ ఆయన సిట్టింగ్ ఎంపీ. అలాగే, కాంగ్రెస్ కంచుకోట రాయ్‌బరేలీలో సైతం బరిలోకి దిగారు. ఇక్కడ ప్రచారంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభలో పాల్గొన్న పలువురు జనం రాహుల్ జీ ఎప్పుడు పెళ్లి చేసుకుంటారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా స్పందిస్తూ 'ఇప్పుడు నేను త్వరలో పెళ్లి చేసుకోక తప్పేలా లేదు (అబ్ జల్దీ హి కర్నీ పడేగీ)' అని నవ్వి అభివాదం చేస్తూ ప్రసంగాన్ని ముగించారు. అక్కడే ఉన్న ప్రియాంక గాంధీ సైతం నవ్వుతూ ఉండడం కనిపించింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ వీరీడియాలో వైరల్‌గా మారింది. కాంగ్రెస్ అగ్రనాయకులు సోనియా గాంధీ మొన్నటి వరకు పోటీ చేస్తూ వచ్చారు. ఆమె స్థానంలో రాహుల్ గాంధీ పోటీలో ఉన్నారు. ఈ క్రమంలో సోమవారం ప్రియాంక గాంధీతో కలిసి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో బీజేపీ, ఎన్డీయే సర్కారు వైఖరిపై ఆయన తీవ్రంగా స్పందించా రు. బీజేపీ రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ఈ సందర్భంగా రాయ్‌బరేలితో కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు.ఇందిరా గాంధీ, సోనియా గాంధీ ఇక్కడి నుంచే పోటీ చేశారన్న రాహుల్ ఇది తమకు కర్మభూమి లాంటిదన్నారు.

## పోలింగ్ బహిష్కరించిన గ్రామాలు

(మొదటిపేజీ తరువాయి)

ఐవీఆర్ఎస్ ఫోన్లు వచ్చాయి. అయితే ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల కమిషన్‌కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఓటర్లు కూడా ఫిర్యాదు చేశారు. జగన్, విడుదల రజనీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన వైసీపీకు ఓటు వేయాలని వస్తున్న ఐవీఆర్ఎస్ ఫోన్లపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు దేవినేని ఉమ, పంచుమర్తి అనురాధ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వీరిద్దరిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. ఐవీఆర్ఎస్ వాయిస్ ఉన్న పెన్ డ్రైవ్‌ను కూడా ఎన్నికల కమిషన్‌కు టీడీపీ నేతలు అందజేశారు. ఈసీ ఫిర్యాదుపై మంగళగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైం నెంబర్ 249/24 కింద కేసు నమోదు చేశారు.. పోలింగ్ ప్రారంభమైన తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్ రావడాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకున్నది. ఈసీ ఆదేశాల మేరకు జగన్, విడుదల రజనీపై పోలీసులు కేసు నమోదు చేశారు.


## ఏపీలో జగన్ గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)

చేశారు. ఇవాళ నంది నగర్ లోని జిహెచ్ఎంసి కమ్యూనిటీ హాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న కేటీఆర్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఏపీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తనకు సోదరుడి లాంటి వారని, ఈ ఎన్నికల్లో ఆయన మంచి ఫలితాలు సాధిస్తారనే నమ్మకం తనకు ఉందని అన్నారు. ఆరు గ్యారంటీలో ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఒక గ్యారెంటీని సగం సగం అమలు చేసిందని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా తాను ముఖ్యమంత్రిని గుర్తించాలని అన్నారు. కరెంటు కోతలు, నీటి కొరతల వంటి అసలైన సమస్యల పైన రేవంత్ రెడ్డి దృష్టి పెట్టాలని కోరుకుంటున్నట్టు చెప్పారు. ప్రజలు ఎవరికి ఓటేస్తారో నాలుగో తేదీన తేలుతుందని అన్నారు. పదేండ్ల నుంచి నరేంద్ర మోడీ ప్రజలని మోసం చేస్తుంటే.. వందరోజుల నుంచి ఇక్కడ రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని అన్నారు. తెలంగాణ కోసం తెలంగాణ భవిష్యత్తు కోసం తాను ఓటేశానని, అందరూ ఓటేయాలని కోరారు.

## 190 స్థానాలకే... ఎన్డీయే కూటమి పరిమితం

### ఇండియా కూటమిదే ఆధిక్యమన్న మమత



**కోల్‌కతా మే 13(నిఘా న్యూస్):** కేంద్రంలో నరేంద్ర మోదీ సారథ్యంలోని కాషాయ కూటమిని మట్టికరిపించి విపక్ష ఇండియా కూటమిని అధికారంలోకి తీసుకొస్తామని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమి బీజేపీని నిలువరించేలా తాము బెంగాల్ నుంచే కూటమికి సాయం చేస్తామని చెప్పారు. తనకు అందిన సమాచారం ప్రకారం ఎన్డీయే కేవలం 190 నుంచి 195 స్థానాలకే పరిమితమవుతుందని, విపక్ష ఇండియా కూటమి 315 స్థానాల్లో గెలుపొందుతుందని అన్నారు. ఉత్తర 24 పరగణాల జిల్లా బన్గావ్‌లో దీదీ లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మోదీ సర్కార్‌కు భంగపాటు తప్పదని ఆమె పేర్కొన్నారు. విపక్ష ఇండియా కూటమి కేంద్రంలో అధికార పగ్గాలు చేపడుతుందని దీదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

## సిఎం జగన్, మంత్రి విడుదలపై కేసు

(మొదటిపేజీ తరువాయి)

ఐవీఆర్ఎస్ ఫోన్లు వచ్చాయి. అయితే ఈ విషయంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల కమిషన్‌కు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఓటర్లు కూడా ఫిర్యాదు చేశారు. జగన్, విడుదల రజనీ పేరుతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన వైసీపీకు ఓటు వేయాలని వస్తున్న ఐవీఆర్ఎస్ ఫోన్లపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నేతలు దేవినేని ఉమ, పంచుమర్తి అనురాధ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. వీరిద్దరిపై పోలీసులు చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. ఐవీఆర్ఎస్ వాయిస్ ఉన్న పెన్ డ్రైవ్‌ను కూడా ఎన్నికల కమిషన్‌కు టీడీపీ నేతలు అందజేశారు. ఈసీ ఫిర్యాదుపై మంగళగిరి పోలీసులు కేసు నమోదు చేశారు. క్రైం నెంబర్ 249/24 కింద కేసు నమోదు చేశారు.. పోలింగ్ ప్రారంభమైన తర్వాత ఐవీఆర్ఎస్ కాల్స్ రావడాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకున్నది. ఈసీ ఆదేశాల మేరకు జగన్, విడుదల రజనీపై పోలీసులు కేసు నమోదు చేశారు.



మునుగోడు నియోజకవర్గం కోతులారం గ్రామం లో కుటుంబ సమేతంగా ఓటు హక్కుని వినియోగించుకున్న బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ.

*-మునుగోడు, మే 13 (నిఘా న్యూస్):*

## ఓటేసిన బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి కుటుంబం



**హబ్సిగూడ, మే 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలోని హబ్సిగూడ డివిజన్ లోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని కుమార్తె డాక్టర్ మౌనిక రెడ్డి సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి డివిజన్లో ఉన్న పోలింగ్ బూత్ లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు మళ్ళీ కెసిఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. గత నాలుగు నెలల కాంగ్రెస్ పాలనపై ప్రజలు విరక్తి తో మళ్ళీ బిఆర్ఎస్ రావాలని ఆశిస్తున్నారని వెల్లడించారు. మల్కాజ్గిరి ప్రజలందరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## ఓటేసిన మాజీ సర్పంచ్ ముత్తినేని



**కోదాడ, మే 13 (నిఘా న్యూస్):** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు. సోమవారం అమీనాబాద్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోనీ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని నిజాయితీ పరులైన నాయకులను ఎన్నుకోవాలని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి గ్రామ ప్రజలు ఉత్సాహంగా ఓటు హక్కులో పాల్గొంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఓటు అనేది ఐదు సంవత్సరాల భవిష్యత్తును నిర్ణయిస్తుందని కొనియాడారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న కార్మిక నేత మంద



**ఖమ్మం, మే 13 (నిఘా న్యూస్):** ఓటు హక్కు వినియోగించుకున్న ఎఐట ియుసి మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు సతీమణి మంద సుశీల. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు భాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పాలకునలను ఎన్నుకునే విషయంలో ఓటర్లు నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో పాలకులను హక్కులు అడిగే నైతిక విలువలు కోల్పోతారని ఓటర్లు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని జిల్లా బాలుర, బాలికల పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా పలువురు నాయకులు సంఘసంస్కర్తలు వ్యాపార వర్తక సంఘాలవారు పాల్గొని వారీ ఓటుహక్కును వినియోగించుకున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు అతి విలువైనదని ఈ అవకాశాన్ని వినియోగించుకోవడం నైతిక హక్కు అని తెలిపారు.

*-తూప్రాన్, మే 13 (నిఘా న్యూస్):*

అబ్దుల్లాపూర్ మెట్ మండల పరిధిలోని తన స్వగ్రామం కుత్బుల్లా పూర్ గ్రామంలో ఓటు హక్కు ను వినియోగించుకున్న విహెచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెలిమండ్ల గో వర్ధన్.



*-అబ్దుల్లాపూర్ మెట్, మే 13 (నిఘా న్యూస్):*

# ఓటు హక్కు వినియోగించుకున్న కాంగ్రెస్ అభ్యర్థి



**ఖమ్మం, మే 13 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా మాదాపురం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం(బూత్ నంబర్ 282)లో ఓటేశారు. పలు పోలింగ్ కేంద్రాల సందర్శన ఖమ్మం నగరంలోని నృసింహస్వామి దేవాలయానికి సోమవారం ఉదయం వెళ్లి రామ సహాయం రఘురాం రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం 57 వ డివిజన్ లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. ఆ తర్వాత బొక్కలగడ్డ, సుందరయ్య నగర్, శ్రీనివాస నగర్, ముస్తఫా నగర్, తుమ్మల గడ్డ, మామిళ్ళగూడెం, వీడివోస్ కాలనీ, బల్లేపల్లి, పాండురంగాపురం, రఘునాథపాలెం మండలం మంచుకొండ, ఈర్లపూడి, వీవీ. పాలెం, చింతకాని మండలం పొద్దుటూరు,చింతకాని, బోనకల్ మండలం రావినూతల, జానకీ పురం, వైరా మండలం పాలడుగు వైరా, రెబ్బవరం, తల్లాడ, ఏన్కూరు మండల కేంద్రాలు, జూలూరు పాడు మండలం పడమటి నరసింహాపురం పోలింగ్ సెంటర్లను సందర్శించారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆయా కేంద్రాల్లో పోలింగ్ సరళని పరిశీలించారు.ఆయన వెంట వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకులు బొర్రా రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే చేయూత



**ఉప్పల్, మే 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ పట్టణం చెందిన ఓల్డ్ భరత్ నగర్ లోని గట్టు విజయలక్ష్మి సోమవారం బూతు నెంబర్ 349లో ఓటు వేసిన అనంతరం గుండెపోటుతో మృతి చెందిన గట్టు విజయలక్ష్మికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అన్ని విధాలుగాఆదుకుంటామనిబండారిలక్ష్మారెడ్డి సేవా ట్రస్ట్ ద్వారా సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. నగదు సహాయం కూడా ఇచ్చి ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని, ప్రభుత్వం నుండి రావాల్సిన సహాయ సహకారాలకు పూర్తిగా సహకరిస్తారని కుటుంబానికి అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు ఆకుల మహేందర్, సుక్క కిరణ్, భాషపల్లి నిరంజన్ చారి, కడిగే శేఖర్, కంచర్ల శ్రీనివాస్, ఉల్చ రాజు తోట రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురవరంలో ఓటేసిన కాంగ్రెస్ నేతలు



కోదాడ మే 13 (నిఘా న్యూస్) లోక్సభ ఎన్నికల సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి, ఆధ్వర్యంలో త్రిపురవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరి రఘువీరారెడ్డి గెలుపు ఖాయమైందని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ పోలింగ్ కేంద్రం బయట అభి వాదం చేస్తూ ఓటర్లును చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణరెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు దస్తగిరి రాఘవరెడ్డి అశోక రెడ్డి బజారు ఎల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే



**సైనిక్ పురి, మే 13 (నిఘా న్యూస్):** కాప్రా డివిజన్ ఆదిత్య నగర్ లోని విజయ హై స్కూల్ బూత్ నంబర్ 43 లో సోమవారం ఉదయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓటు హక్కు వినియోగించుకున్నారు. సామాన్య ఓటర్ లాగా క్యూలో 30 నిమిషాలు నిలబడి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటు వేసిన అనంతరం ఉప్పల్, చిల్కానగర్, రామంతపూర్, హబ్సిగూడ, నాచారం, మల్లాపూర్, మీర్పేట్, కాప్రా తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని నాయకులు కార్పోరేటర్లతో కలిసి పరిశీలించారు.

# తూప్రాన్ లో ప్రశాంతంగా ఎన్నికలు

## ఎన్నికల సరళిని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ బాలస్వామి



**తూప్రాన్, మే 13 (నిఘా న్యూస్)** జిల్లా ఎస్పీ బాలస్వామి పర్యవేక్షణలో పార్లమెంటు ఎన్నికలు జిల్లా వ్యాప్తంగా భారీ బందోబస్తు మధ్యలో సజావుగా నిర్వహించారు. ఇందులో భాగంగా తూప్రాన్ మున్సిపల్ పాఠశాలలో జరుగుతున్న ఎన్నికలను జిల్లా ఎస్పీ బాలస్వామి పరిశీలన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల దృష్ట్యా జిల్లా వ్యాప్తంగా 770 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరుగుతున్నాయని ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరిగిన రిగ్గింగ్ పాల్పడిన చట్ట రీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికలు ప్రశాంతంగా జరిగేటట్టు చర్యలు చేపట్టామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ పర్యవేక్షణలో డిఎస్పి వెంకట రెడ్డి, సిఐ కృష్ణ, ఎస్ఐ శివానందం, స్పెషల్ టీం పాల్గొన్నారు.



భువనగిరి పార్లమెంట్ తుంగతుర్తి నియోజకవర్గం తిరుమలగిరి మండలం, జనగామ నియోజకవర్గం లోని పలు పోలింగ్ బూత్ లను పర్యవేక్షించిన బిఆరెస్ అభ్యర్థి క్యామ మల్లేష్ తదితరులు.

*-జనగామ, మే 13 (నిఘా న్యూస్):*

## ఓటు వేసిన ఎంఐఎం ఎమ్మెల్యే



**మలక్ పేట్, మే 13 (నిఘా న్యూస్):** మలక్ పేట్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఎమ్మెల్యే మహమ్మద్ బిన్ అబ్దుల్లా బలాల ఓటు వేశారు. క్యూ లైన్ లో నిలబడి ఎమ్మెల్యే ఓటు వేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు కలిగిన వారు ఆలోచించి మరి ఓటు వెయ్యాలన్నారు.



చేవెళ్ల పార్లమెంట్ కు జరిగిన ఎన్నికలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

*-బాలాపూర్, మే 13 (నిఘా న్యూస్):*



చేవేళ్ల పార్లమెంట్ కు జరిగిన ఎన్నికలో బీజేపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి బాలాపూర్ లోని బూత్ 342 లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

*-బాలాపూర్, మే 13 (నిఘా న్యూస్):*



జిల్లెలగూడకు చెందిన కమలానగర్ నగర్ కాలనీ నవభారత్ యూత్ సభ్యులు బూతు నంబర్ 141 లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

*-బాలాపూర్, మే 13 (నిఘా న్యూస్):*



రామంతపూర్ ఇందిరానగర్ బూత్ నెంబర్ 286 లో కార్పొరేటర్ బండారు శ్రీవాణి, రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వెంకట్ రావు కుటుంబ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

*-రామంతపూర్, మే 13 (నిఘా న్యూస్):*

## ఓటేసిన మేయర్ దంపతులు



**పీర్జాదిగూడ, మే 13 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు మేడిపల్లి కమలానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించు కోవాలని పిలుపునిచ్చారు.

# కౌన్సిలర్ పాడే మోసిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, మే 13 (నిఘా న్యూస్):** నమ్ముకున్న వారికోసం కడవరకు అండగా ఉంటానని నిరూపించాడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నాయకుడంటే కేవలం ఉపన్యాసాలు,హామీలే కాకుండా తనవారి కోసం ఎంతవరకైనా వెళ్లే వ్యక్తులల్లో ఒకడైన వనపర్తి ఎమ్మెల్యే, వనపర్తి పట్టణం 31వ వార్డు కౌన్సిలర్ రాధాకృష్ణ అంతిమ సంస్కరణలలో పాల్గొని ఎమ్మెల్యే పాడేమోసారు, కడసారి నివాళులు అర్పిస్తూ కన్నీటి దారులతో మట్టి వేసి తన కుటుంబంలో వ్యక్తి మరణిస్తే ఏ విధంగా సంస్కరణలు చేస్తామో అదే తరహాలో ఎమ్మెల్యే దగ్గరుండి రాధాకృష్ణ అంతిమ సంస్కరణలను పూర్తి చేశారు. రాధాకృష్ణ కుటుంబానికి తాను ఎల్లవేళలా అండదండగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.

# పెబ్బేరులో ప్రశాంతంగా ఎన్నికలు



**పెబ్బేరు, మే 13 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని పలు గ్రామాలోని పోలింగ్ స్టేషన్లలో సోమవారం జరిగిన పోలింగ్ చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం పోలింగ్ ముగిసే సమయానికి మొత్తం మండలంలో 75 శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. మండల వ్యాప్తంగా మొదటి రెండు గంటల్లో కేవలం 20 నుంచి 26 శాతం మాత్రమే ఓట్లు పోలింగ్ కాగా, ఆ తర్వాత 11గంటల నుంచి ఓటింగ్ వేగంగ పుంజుకుంది. కొన్ని చోట్ల ఈవీఎంలు మొరరాయించడంతో అరగంట ఆలస్యంగా పోలింగ్ ప్రారంభమైంది. సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతో ఓటర్లు ఓటు వేయగలిగారు. మండల ప్రజా ప్రతినిధులు మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ, ఎంపీపీ ఆవుల శైలజ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బూత్‌లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# జియాగూడలో పోలింగ్ ప్రశాంతం



**జియాగూడ, మే 13 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కార్వాన్ నియోజకవర్గం, జియాగూడ, పురానాపూల్ పరిసర ప్రాంతాలలో ప్రశాంతంగా కొనసాగింది. ఆయా ప్రాంతాలలో 42 శాతం పోలింగ్ నమోదైంది. జియాగూడ బీజేపీ కార్పొరేటర్ బోహిని దర్శన్ దంపతులు జియాగూడలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీ గోల్కొండ జిల్లా జాయింట్ కన్వీనర్ బి.శివకుమార్ యాదవ్, సీనియర్ నేతలు ఎమ్.బాలకృష్ణ, రాజేందర్, జియాగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జె.లక్ష్మీనారాయణ, హిందూ జాగృతి సంస్థ ప్రతినిధులు బాబన్న, సంఘ సేవకులు డివిఎస్.రాజు, నిర్మల నీలకురం గౌడ్, తదితరులు జియాగూడ, కుల్సుంపురా ప్రాంతాలలో పోలింగ్ సరళిని పరిశీలించారు. కుల్సుంపురా ఏసీపీ మహ్మద్ మునావర్, సీసీఎస్ ఎకనామికల్ అఫెన్సెస్ వింగ్ ఏసీపీ కెఎమ్.కిరణ్ కుమార్, కుల్సుంపురా ఇన్స్పెక్టర్ రామస్వామి నేతృత్వంలో సుమారు 250 ప్రత్యేక పోలీసు బలగాలతో ఎప్పటికప్పుడు బందోబస్తును సమీక్షించారు.

# ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ, మే 13 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం పట్టణ కేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భముగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో పాటు కుటుంబ సభ్యులు తమ తమ ఓటు హక్కును మండలకేంద్రంలో ఎం ఆర్ సి భవనంలోని 254 బూతుల్లో వినియోగించుకున్నారు. అనంతరం మాజీ మంత్రిఎలిమినేటి ఉమా మాధవ రెడ్డి తమ ఓటుహక్కును మండలంలోని వర్కట్ పల్లి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భముగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజల ఓటు ఒక వజ్రాయుధం అని, ప్రతి ఒక్కరు తమ ఓటు అనుకోని వినియోగించుకోవాలని సూచించారు.

# ఓటేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి భైరవబట్ల



**మధిర, మే 13 (నిఘా న్యూస్) :**మే 27 న జరగనున్న నల్గొండ - ఖమ్మం - వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు ఇటీవల స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ప్రముఖ న్యాయవాది భైరవబోట్ల శ్రీనివాసరావు సోమవారం జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికకు మధిరలో తన ఓటును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఓటు విలువను గుర్తించాలన్నారు. ఓటేసినప్పుడే ప్రశ్నించే హక్కు ఉంటుందన్నారు. మే 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు పట్టభద్రులు ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.



ఉప్పల్ నియోజకవర్గంలోని 368 పోలింగ్ కేంద్రం లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

*-చిలుకా నగర్, మే 13 (నిఘా న్యూస్):*

## ఓటు హక్కు వినియోగించుకున్న రజితా రెడ్డి దంపతులు



**ఉప్పల్, మే 13 (నిఘా న్యూస్):** టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఉప్పల్ కార్పొరేటర్ రజిత రెడ్డి, ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి సోమవారం ఉప్పల్ భరత్ నగర్ లోని 349 పోలింగ్ బూత్ లో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిష్పక్ష పాతంగా ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు.



కౌకూర్ లోని ప్రభుత్వ పాఠశాలలో కుటుంబ సమేతంగా ఓటు హక్కు వినియోగించుకున్న బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని నవ భారతాన్ని నిర్మించాలి, ఓటు వేయని వారికి ప్రశ్నించే అర్హత ఉండదని ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవచ్చని విక్రమ్ గౌడ్ తెలిపారు.

*-కౌకూరు మే 13 (నిఘా న్యూస్):*

## ఓటు హక్కును వినియోగించుకున్న ఎంపీపీ కరుణ



**తాండూరు, మే 13 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలను అనుసరించి ఎంపీపీ కరుణ, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ తో, కుటుంబ సభ్యులతో కలిసి బషీరాబాద్ మండల కేంద్రంలోని పోలింగ్ బూత్ లో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బషీరాబాద్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి అయిన రంజిత్ రెడ్డికి ప్రజలు అత్యధిక మెజార్టీ ఓట్లు వేశారని తెలిపారు.



బాగ్ అంబర్ పేట్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్న తిలక్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దివంగత నంద రాజ్ గౌడ్ కకుమారుడు డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి రోహిత్ రాజ్ గౌడ్, కోడలు మాధురి.

*-బాగ్ అంబర్ పేట్, మే 13 (నిఘా న్యూస్):*



గోల్నాక జైస్వాల్ గార్డెన్ లోని పోలింగ్ కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్న బీజేపీ సీనియర్ నాయకుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్, పుష్ప ముదిరాజ్ దంపతులు.

*-గోల్నాక, మే 13 (నిఘా న్యూస్):*



గోల్నాక జైస్వాల్ గార్డెన్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్న మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు బొర్లకుంట దీపక్ కుమార్.

*-గోల్నాక, మే 13 (నిఘా న్యూస్):*




పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజవర్గములో ఓటు హక్కు వినియోగించు కున్న తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర. ఓటు హక్కు వినియోగించుకున్న అనంతరము కాకతీయ విశ్వవిద్యాలయము జ్యోతి రావు సావిత్రి భాయ్ పూలే దంపతుల విగ్రహముల వద్ద ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కుల మతాలకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

*-వరంగల్, మే 13 (నిఘా న్యూస్):*



నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని 161వ పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి. ఆయనతోపాటు కుటుంబ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకున్నారు.

*-నారాయణపేట, మే 13 (నిఘా న్యూస్):*



ప్రతాపసింగారంలో ఓటు హక్కు వినియోగించుకున్న మేడ్చల్ జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి.

## ప్రశాంతంగా ఎన్నికలు



**నారాయణపేట, మే 13 (నిఘా న్యూస్):** పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా ఎన్నికల పరిశీలకులు షెవాంగ్ గ్యాచో భూటియా అన్నారు. సోమవారం నారాయణపేట లోని పోలింగ్ స్టేషన్ 142, 143, 144 సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయని ఆయన తెలిపారు.



గోల్నాక తులసినగర్ కాలనీలోని సెయింట్ పాల్ స్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్.




మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి జిల్లెల గూడ లో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గత నెల నుండి పార్టీ కోసం కష్టపడి పోలింగ్ బూత్ వరకు తీసుకొచ్చిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

*-బాలాపూర్, మే 13 (నిఘా న్యూస్):*

## ఓటేసిన జీవీఎంసీ ఏడిసికే ఎస్.విశ్వనాథన్



**విశాఖపట్నం, మే 13 (నిఘా న్యూస్):** ఏ యూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ పరిధిలోని పోలింగ్ కేంద్రంలో విశాఖ జీవీఎంసీ ఏ డి సి కే.విశ్వనాథన్ అండ్ సతీమణి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# అంబర్ పేటలో ప్రశాంతంగా పోలింగ్

## కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు

**అంబర్ పేట, మే 13 (నిఘా న్యూస్):** అంబర్ పేట నియోజకవర్గ పరిధిలో చెదురు, మదురు సంఘటనలు మినహా లోక్ సభ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. నియోజకవర్గంలోని 236 పోలింగ్ కేంద్రాలలో ఓటర్లు బారులు తీరి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ మొదలైన మొదటి రెండు గంటల్లో అంటే ఉదయం 7 గంటల నుంచి 9 గంటల మధ్య పోలింగ్ మందకొడిగా సాగింది. కేవలం 6.42 శాతం మాత్రమే పోలింగ్ జరిగింది. ఉదయం వేళ చాలా మంది ఓటర్లు ఇండ్ల నుంచి బయటకు రాలేదు. తర్వాత రెండు గంటల్లో అంటే 9 నుంచి 11 మధ్య పోలింగ్ శాతం పుంజుకుంది. అప్పుడు 18.55 శాతం పోలింగ్ నమోదైంది. అక్కడక్కడ ఓటు వేయడానికి క్యూ కట్టారు. మధ్యాహ్నం ఒంటి గంట వరకు మరికొంత వేగం పెరిగి 28.45 శాతం, ఒంటి గంట నుంచి మూడు గంటల వరకు 37.45 శాతం పోలింగ్ నమోదైంది. ఓటర్లు క్యూలైన్లలో నిల్చున్నారు. ఓటు వేయడానికి ప్రజలు అప్పుడు బయటకు వచ్చారు. ఒంటి గంట నుంచి 3 గంటల లోపు పోలింగ్ బాగా పుంజుకుంది. 3 నుంచి 5 గంటల వరకు 45.30 శాతం నమోదైంది. ఇదిలా ఉండగా, నియోజకవర్గంలోని కాచిగూడ, నల్లకుంట, గోల్నాక, అంబర్ పేట, బాగ్ అంబర్ పేట్ డివిజన్ల పరిధిలో ఉన్న పోలింగ్ బూత్ ఓటింగ్ సరళిని బీఆర్ఎస్ అభ్యర్థి టి.పద్మారావుగౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, బీజేపీ ఎంపీ అభ్యర్థి జి.కిషన్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కుటుంబ సభ్యులతో కలిసి గోల్నాకలోని సెయింట్ పాల్ బూత్ లో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి బర్కత్ పురా లోని దీక్షా మోడల్ స్కూల్లో కుటుంబ సమేతంగా తన ఓటు వేశారు. డివిజన్ కార్పొరేటర్లు వై. అమృత, దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్, ఇ.విజయ్ కుమార్ గౌడ్, పద్మవెంకటరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు బోర్లకుంట దీపక్ కుమార్ తదితరులు కూడా తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా అంబర్ పేట నియోజకవర్గంలోని 55 పోలింగ్ కేంద్రంలో 7 గంటలకు పోలింగ్ మొదలైంది. అరగంట పాటు ఈవీఎంలు మొరాయించాయి. సిబ్బంది వచ్చి సరిచేసిన తర్వాత పోలింగ్ ప్రారంభమైంది. అలాగే బర్కత్ పురా దీక్షా మోడల్ స్కూల్లో కూడా అరగంట పాటు ఈవీఎంలు మొరాయించాయి. బీజేపీ అభ్యర్థి, కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి ఓటు వేయడానికి వచ్చి క్యూ లైన్ లో అరగంట పాటు నిల్చున్నారు. సిబ్బంది వచ్చి ఈవీఎంలను సరి చేసిన తర్వాత ఓటు హక్కు వినియోగించుకున్నారుమొదటి గంట వరకు కొన్ని పోలింగ్ కేంద్రాలలో ఈవీఎం, వీవీ ప్యాట్లు మొరాయించాయి. చాలా మంది ఓటర్లు తమకు ఏ పోలింగ్ బూత్ లో ఓటు ఉందో తెలియక తికమకపడ్డారు. ఎప్పుడు ఓటు వేసే కేంద్రానికి వెళితే అక్కడ ఓటు లేకపోవడంతో వెనుదిరిగారు. గోల్నాకలోని సెయింట్ పాల్స్ స్కూల్ బూత్ నెంబర్ 175,176 పోలింగ్ బూత్ లో జాబితాలో ఉన్న ఫోటోలో గడ్డం లేకుండా ఉండి, ఓటు వేయడానికి వచ్చిన వ్యక్తికి గడ్డం ఉండడంతో అక్కడ ఉన్న అధికారి అభ్యంతరం తెలిపారు. ఇలా ఐదు మందిని వెనక్కు పంపడంతో ఇది తెలుసుకున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల నాయకులు అక్కడికి చేరుకుని అధికారులను నిలదీసి ధర్నా చేశారు. పోలీసులు వచ్చి సముదాయించి మళ్లీ వారిని ఓటు వేయించారు. నల్లకుంట సత్యానగర్ బూత్ లో కూడా విధుల్లో ఉన్న ఆశా వర్కర్ పై కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ కు సపోర్ట్ చేస్తున్నావంటూ దాడి చేయడానికి వెళ్లారు. పోలింగ్ ఆఫీసర్, పోలీసులు వచ్చి తాము ఇక్కడ అంతా గమనిస్తున్నామని, అలాంటిది ఏదీ జరగడం లేదని చెప్పడంతో వెనుదిరిగారు.





లోక్ సభ ఎన్నికల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్.

*-నల్లకుంట, మే 13 (నిఘా న్యూస్):*

## ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన కాంగ్రెస్ అభ్యర్థి



**తల్లాడ, మే 13 (నిఘా న్యూస్):** ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా సోమవారం తల్లాడలో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సరళిని అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ తో కలిసి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల సరళని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ఓటు వేసేందుకు వచ్చిన వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు దగ్గుల నాగిరెడ్డి, దగ్గుల రఘుపతి రెడ్డి, నాయకులు వేమిశెట్టి వెంకటేశ్వరరావు, ఉద్యమ నాయకుడు బొడ్డు వెంకటేశ్వరరావు భాస్కర్ రావు, అక్కుల హరీష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో 80 శాతం పోలింగ్



**కామారెడ్డి, మే 13 (నిఘా న్యూస్):** జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన పోలింగ్ కేంద్రాలలో ఓట్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయ్.ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జహీరాబాద్ పార్లమెంటరీ పోలింగ్ కేంద్రాల్లో 80 శాతం పూర్తయింది.ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నందుకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హర్షం వ్యక్తం చేశారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన రాచకొండ సీపీ



**వలిగొండ, మే 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రాచకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి సందర్శించారు. వలిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 250, 252 ,255,256 పోలింగ్ బూత్ లను మరియు టేకులసోమారం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల 213 ,214 పోలింగ్ బూత్ లను సందర్శించారు. పోలింగ్ సరళిని పరిశీలించి, పోలీసులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు, వలిగొండ ఎస్సై మహేందర్ లాల్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతం



**గంభీరావుపేట, మే 13 (నిఘా న్యూస్):** మండలంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 44 పోలింగ్ కేంద్రాలలో సోమవారం ఉదయం 7 గంటలకు ప్రారంభం సాయంత్రం 6 గంటలకు ప్రశాంతంగా ముగిసింది. మండలంలో ఎక్కడ కూడా ఈవీఎంలు మోరయించలేదు. అదేవిదంగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. టెస్కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో ఇన్చార్జి కొండూరి గాంధీ లు గజ సింగవరం గ్రామంలో, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే కటక మృత్యుంజయం గంభీరావుపేటలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# మెదక్ లో 71.91 శాతం పోలింగ్



## జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి, మే 13 (నిఘా న్యూస్)**ంటు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గపరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు సంగారెడ్డి అర్ అండ్ బి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పోలింగ్ కేంద్రం, తార ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి అధికారులకు సూచనలు చేశారు. పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని. ఓటర్లు ఇబ్బందులు పడకుండా చూడాలని సూచించారు. దీంతోపాటు ఎప్పటికప్పుడు వెబ్ మానిటరింగ్ సెల్ నుండి ఎన్నికల ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా మానిటరింగ్ చేశారు. తన దృష్టికి వచ్చే అంశాలపై అధికారులను వెంటనే అప్రమత్తం చేశారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 9 గంటలకు వరకు 12.88 శాతం,పోలింగ్ నమోదయింది. 11 గంటలకు 31.83 శాతం, మధ్యాహ్నం ఒంటిగంటకు 50.71 శాతం, మూడు గంటలకు 63.96 శాతం, సాయంత్రం ఐదు గంటలకు 71.91 శాతం పోలింగ్ నమోదయింది. ఓటు వేసేందుకు ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు క్యూ కట్టారు. గంట గంటకు పోలింగ్ శాతం పెరుగుతూ వచ్చిందీ. పార్లమెంటు నియోజక వర్గం మొత్తంగా పోలింగ్ ప్రక్రియ సాఫీగా సాగింది.

# విలీన మండలాల్లో పండగలా పోలింగ్



- **జాతరలా తరలివచ్చిన ఓటర్లు**
- **చేదురు ముదురు సంఘటనలు**

**మినహా ప్రశాంతంగా ఎన్నికలు**

**ఎటపాక, మే 13 (నిఘా న్యూస్)**క ఎన్నికల్లో భాగంగా సోమవారం విలీన మండలాల్లో పోలింగ్ పండుగ వాతావరణంలా జరిగింది. చేదురు ముదురు సంఘటనలు మినహా అన్ని చోట్లా పోలింగ్ సజావుగా జరిగింది. ఓట్లు వెసిందుకు వృద్ధులు మహిళలు పురుషులు ఇలా అన్ని వర్గాల వారు తరలివచ్చారు. చింతూరు ఎటపాక విఆర్ పురం కూనవరం మండలాల్లో షెడ్యూల్ ప్రకారం ప్రారంభం కాగా కొన్నిచోట్ల ఇవియం మిషన్లు మురాయించాయి. సంకేతిక కారణాలతో కొద్దిసేపు పోలింగ్ నిలిచిపోగా ఎన్నికల అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగేలా చర్యలు చేపట్టారు. కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద కనీసం టెంట్లు కూడా ఏర్పాటు చేయకుండా ఎండలోనే ఓటర్లు బారులు తీరి కనిపించారు. పోలింగ్ జరుగుతున్న తీరును పోలీస్ అధికారులు పరిశీలించారు. ఈ విలీన మండలాల్లో రాత్రి ఏడు గంటల సమయానికి చింతూరు 76.08 కూనవరం 81.50 విఆర్ పురం 81.40 ఎటపాక 76.51 శాతం నమోదయింది.

# ధర్మారంలో 73.79 శాతం పోలింగ్

## ఉత్సాహంగా ఓట్లు వేసిన యువ ఓటర్లు

**ధర్మారం, మే 13 (నిఘా న్యూస్):** ధర్మారం మండలంలో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి.ఎలక్షన్ లో యూత్ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలోని 29 గ్రామాలలో 53 పోలింగ్ కేంద్రాలు ఉండగా మొత్తం 45వేలు ఓటర్లు ఉన్నారు. పార్లమెంటు ఎలక్షన్ లో పోలింగ్ 73.79 శాతం నమోదు కాగా,పోలింగ్ ముగిసే సమయానికి 33,204 ఓటర్లు ఓట్లు వినియోగించుకున్నట్లు మండల ఎన్నికల అధికారి అంబటి రజిత తెలిపారు.సెక్టర్ అధికారులు ఎంపీడీఒ ఐ.ప్రవీణ్ కుమార్,ఎంపీఓ రమేష్, మిషన్ భగీరథ డిఈఈ రోహిత్,నీటి పారుదల శాఖ ఏ.ఇ. శ్రీనివాస్, పిఆర్ ఏ.ఇ. రాజశేఖర్ లు పోలింగ్ సిబ్బందికి, ప్రజలకు పలు సలహాలు సూచనలు ఇస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూశారు. బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, నంది మేడారంలోని పోలింగ్ కేంద్రాన్ని,ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ వేరు వేరుగా పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకున్నారు. ఎస్సై టి.సత్యనారాయణ,ఎస్సై 2 అశ్విని పోలీసు సిబ్బందితో కలిసి పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూశారు.





నల్లకుంటలో తన కుమార్తెతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న కార్పొరేటర్ అమృత.

*-నల్లకుంట, మే 13 (నిఘా న్యూస్):*




అంబర్ పేట్ మున్సిపల్ గ్రౌండ్ లో ఓటు హక్కును వినియోగించుకున్న మాజీ కార్పొరేటర్ పద్మావతి డిపి రెడ్డి, దుర్గాప్రసాద్ రెడ్డి దంపతులు.

*-అంబర్ పేట్, మే 13 (నిఘా న్యూస్):*

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు




**భువనగిరి, మే 13 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామంలో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. 79 శాతం పోలింగ్ నమోదయింది. గ్రామంలో ఉన్న 788 ఓట్లకు 626 ఓట్లు పోలయ్యాయని గ్రామపంచాయతీ పంచాయతీ కార్యదర్శి ఎం లక్ష్మీ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ వనం జనార్దన్, ఆశా వర్కర్ నీలం నీరజ, జూనియర్ లైన్మెన్, ఎస్.కె జహంగీర్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేసిన పువ్వాడ కుటుంబ సభ్యులు



**ఖమ్మం, మే 13 (నిఘా న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఖమ్మంలోని ఇందిరా నగర్ హై స్కూల్ పోలింగ్ కేంద్రంలో ఆయన సతీమణి విజయలక్ష్మి, మమత విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ, డైరెక్టర్ పువ్వాడ నరేన్, సాయి శిరణి తదితరులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటేసిన కార్పొరేటర్ శ్వేతా రెడ్డి



**సైదాబాద్, మే 13 (నిఘా న్యూస్):** సైదాబాద్ డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో ఐఎస్ సదన్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ శ్వేతా రెడ్డి దంపతులు ఓటు వేశారు. కార్పొరేటర్ దంపతులు క్యూ లైన్ లో నిలబడి ఓటు వేశారు. ప్రజా స్వామ్య వ్యవస్థ భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును అందరు వినియోగించుకోవాలని సూచించారు. కొత్తగా ఓటు హక్కు కలిగిన వారు తప్పకుండా ఆలోచించి ఓటు వేయాలన్నారు.

## స్వగ్రామంలో ఓటేసిన జడ్జి కంచ ప్రసాద్




**వరంగల్, మే 13 (నిఘా న్యూస్)(నిఘా న్యూస్):** వరంగల్ నగరంలో పార్లమెంట్ ఎన్నికల్లో సోమవారం ఓటు హక్కును వరంగల్ నగరం రంగసాయిపేట ప్రాంతానికి చెందిన స్వగ్రామంలో జగిత్యాల సీనియర్ సివిల్ జడ్జ్ కంచ ప్రసాద్ స్వగ్రామంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు.

## నాగారంలో ఓటేసిన మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి



**కీసర, మే 13 (నిఘా న్యూస్):** ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకుని మంచి నాయకుణ్ణి ఎన్నుకోవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు. అంతరం ఆయన నాగారం మున్సిపల్ పరిధిలోని 220 బూత్ సెంట్ బేతాని స్కూల్ లో తన అనుచరులతో కలిసి ఓటు వేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులతో కలిసి ఓట్లు వేశారు.



సికింద్రాబాద్ పరిధిలోని మెట్టుగూడలో ఓటేసిన మహిళా రజక సంఘం వ్యవస్థాపకురాలు, బిజెపి నేత ఎం.రాజేశ్వరి. ఈ కార్యక్రమంలో సుజాత, నరసింహ మోహన్ శ్రీనివాస్ వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

*-సికింద్రాబాద్, మే 13 (నిఘా న్యూస్):*

## ఓటేసిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



**రాజేంద్రనగర్, మే 13 (నిఘా న్యూస్):** రాజ్యాంగం కల్పించిన ఓటు అనే ఆయుధాన్ని వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఆయన మైలార్‌దేవ్‌పల్లిలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం మనకు కల్పించిన ఏకైక ఆయుధం ఓటు అన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన డిసి రవికుమార్



**రాజేంద్రనగర్, మే 13 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సర్కిల్ ఉప కమీషనర్ రవికుమార్ సోమవారం సందర్శించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులను,సిబ్బంది నియమించారు. ఆయన పోలింగ్ కేంద్రాల వద్దకు వెళ్లి ప్రజలను ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఓటు హక్కు వినియోగించుకునే వారికి ఎలాంటి అసౌకర్యాలు, ఇబ్బందులు లేకుండా చూశామని ఆయన తెలిపారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన సిపి



**ధర్మారం, మే 13 (నిఘా న్యూస్):** పార్లమెంటు ఎలక్షన్ లో భాగంగా మండలంలోని దొంగతుర్తి గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు.సి.పి వెంట ధర్మారం ఎస్సై టి.సత్యనారాయణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తొలి ఓటేశాం.. గొప్ప అనుభూతిని పొందాం



**పెబ్బేరు, మే 13 (నిఘా న్యూస్):** తొలిసారి ఓటు హక్కును వినియోగించుకున్న సందర్భం మరిచిపోని అనుభూతినిస్తుంది. ఎన్నికలు వచ్చినపుడు ఇంట్లో పెద్దలు ఓటేయడానికి వెళ్తుంటే నాకెప్పుడు ఓటు హక్కు వస్తుందా? నేనెప్పుడు ఓటు వేస్తానని ఎదురుచూసిన యువతీ యువకులు ఎందరో ఉంటారు. ప్రస్తుత ఎన్నికల్లో ఆ సందర్భం రానే వచ్చింది. తొలిసారి ఓటరు జాబితాలో పేర వచ్చిన యువత హుషారుగా పోలింగ్ కేంద్రానికి తరలివచ్చారు. ఓటు వేసి చేతి వేలికి వేసిన సిరా చుక్కను చూసుకుంటూ, సెల్ఫీలు దిగుతూ సంబరపడ్డారు. తొలి ఓటు వేసినందుకు సంతోషంగా ఉంది. బి.పవన్ కుమార్ రెడ్డి ఓటరు జాబితాలో నా పేరు చేర్చగానే ఎన్నికలు ఎప్పుడు వస్తాయా? ఎప్పుడు ఓటు వేస్తానని ఎంతో ఎదురుచూశా. మధ్యాహ్నం పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకున్నాను.ప్రజాస్వామ్యంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవిని ఎన్నుకునే ప్రక్రియలో భాగమైనందుకు మాటల్లో చెప్పలేనంత సంతోషం వేసింది. ఇకపై ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తా... మందడి చందు తొలిసారి పోలింగ్ కేంద్రంలోకి అడుగు పెట్టగానే ఎంతో సంతోషం వేసింది. కేంద్రంలో ఓటు వేసే ప్రక్రియ ఎలా ఉంటుందో అవగాహన వచ్చింది. ఈవీఎంపై బటన్ నొక్కి బీప్ శబ్దం రాగానే తెలియని అనుభూతి వచ్చింది. ఇకపై ప్రతి ఎన్నికల్లో ఓటు వేస్తా.. బాధ్యతగా భావించాలి పి.నాగార్జున డిగ్రీ విద్యార్థి తొలి ఓటు వేసేందుకు ఎంతో ఆతృతతో ఎదురు చూశా. ఓటు వేశాక గొప్ప అనుభూతి పొందా. రాజకీయంలో మార్పు తీసుకురావాలంటే ఓటే ఒక వజ్రాయుధం. అభివృద్ధిని కాంక్షించే అభ్యర్థికే నా ఓటు. యువత బాధ్యతగా భావించి ముందుకు రావాలి.

# రైల్వే కోడూరులో జనసేన ఏజెంట్ కిడ్నాప్

### దర్శిలో ఇవిఎంల ధ్వంసం

**అమరావతి, మే 13 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వేళ పలు జిల్లాలు ఉద్రిక్తంగా మారాయి. ముఖ్యంగా పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ నేతలు టీడీపీ కార్యకర్తలపై దాడులకు దిగారు. పోలింగ్ స్టేషన్‌కు కూతవేటు దూరంలో జరగడంతో పరిస్థితి అదుపు తప్పింది. రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. ప్రకాశం జిల్లా దర్శిలో ఓ పోలింగ్ కేంద్రంలో పోలింగ్ నిలిచిపోయింది. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 132 పోలింగ్ బూతులో టీడీపీ కార్యకర్తలు ఈవీఎంను ధ్వంసం చేశారు. దర్శి 2 వ వార్డు టీడీపీ కౌన్సిలర్ వేమిరెడ్డి చెన్నారెడ్డి పోలింగ్ బూత్ లో నానా హంగామా సృష్టించి ఈవీఎంను పగులకొట్టారు. ఏపీలో పోలింగ్ ప్రశాంతంగా జరుగుతుండగా మరికొన్ని చోట్ల ఉద్రిక్తల మధ్య కొనసాగుతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ కు ఎన్నికల సంఘం అధికారులు, పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు తీసుకున్నారు. అయితే పోలింగ్ ఏజెంట్లపై దాడులు, బెదిరింపులతో ఆ పోలింగ్ కేంద్రాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోని దలవాయి పోలింగ్ కేంద్రంలో జనసేన ఏజెంటు రాజారెడ్డిని పోలింగ్ కేంద్రం నుంచి కొందరుకిడ్నాపుచేయడంతోస్థానికజనసేన నాయకులు కోపోద్రిక్తుల య్యారు. పోలింగ్ కేంద్రంలోని ఈవీఎంలను ధ్వంసం చేయడంతో అక్కడ పోలింగ్ నిలిచిపోయింది . పల్నాడు జిల్లా మాచర్లలో ఈవీఎం ధ్వంసంతో సిబ్బంది పోలింగ్ నిలిపివేసి బయటకు వెళ్లిపోయారు.

# సిరిసిల్లలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



### కలెక్టర్ అనురాగ్ జయంతి

**సిరిసిల్ల, మే 13 (నిఘా న్యూస్):** కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 547 పోలింగ్ కేంద్రాల నుంచి ఎన్నికల అధికారులు, సిబ్బంది ఈవీఎంలను సిరిసిల్ల, వేములవాడలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్లలో అప్పగించారు. ఆయా ఈవీఎం లను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్, సిరిసిల్ల ఏఆర్ఓ పూజారి గౌతమి, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీవో, ఏఆర్ఓ రాజేశ్వర్ పరిశీలించారు. కలెక్టర్ అనురాగ్ జయంతి పక్కా ప్రణాళికతో ఎన్నికల నిర్వహణకు సిరిసిల్ల, వేములవాడ ఏఆర్ఓలు పూజారి గౌతమి, రాజేశ్వర్ ఎన్నికల ఏర్పాట్లు చేయించారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చినప్పటి నుంచి సెక్టార్ ఆఫీసర్స్, పీఓలు, ఏపీఓలు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల సందర్భంగా నిర్వర్తించాల్సిన బాధ్యతలపై పలు మార్లు కలెక్టర్ శిక్షణ ఇప్పించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఎస్ఎస్టీ బృందాలు, ఎంసీఎంసీ కేంద్రం ఏర్పాటు చేయించి, ఎప్పటికప్పుడు కలెక్టర్ పర్యవేక్షించారు. పోలింగ్ సందర్భంగా ఉదయం నుంచి ఎంసీఎంసీ కేంద్రం, వెబ్ కాస్టింగ్ ను పరిశీలిస్తూ, అధికారులకు పలు సూచనలు చేశారు.

# హంస వాహనంపై భద్రకాళి అమ్మ వారి ఊరేగింపు



**వరంగల్, మే 13 (నిఘా న్యూస్):** శ్రీ భద్రకాళీ దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వర కళ్యాణ బ్రహ్మోత్సవాలు సోమవారంతో ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం అమ్మవారికి నిత్యాహినికం నిర్వహించిన తదుపరి చతుస్థానార్చన జరిపి ఉదయం అమ్మవారిని సూర్యప్రభ వాహనం పైన సాయంకాలం హంస వాహనంపై ఊరేగింపు జరిపారు. జయచంద్ర దేవాకరే నేత్రధరే అనే శాస్త్రాలు అమ్మవారిని స్తుతిస్తున్నాయి. సూర్యచంద్రులను అమ్మవారు నేత్రములుగా కలిగి ఉన్నదని దీని అర్థం. ప్రకాశానికి ప్రతీక సూర్యుడు, ఆరోగ్యం భాస్కర్ అదేచ్చేట్ అని పురాణాలు చెబుతున్నాయి. సూర్యప్రభ వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శించిన భక్తుల జీవితంలో దేదీప్యమానంగా ఉంటుంది. మంచి ఆరోగ్యాన్ని కీర్తి ప్రతిష్టలు కలుగుతాయి, నేత్ర రోగాలు పోతాయి అంతర్దృష్టి బాహ్య దృష్టి బాగా పనిచేస్తాయి. హంస జ్ఞానానికి ప్రతీక. పాలలోని నీళ్లను వదిలేసి కేవలం పాలు మాత్రమే స్వీకరిస్తుంది. హంస దీన్నే క్షీర నీర న్యాయం అంటారు. హంస వాహనం మీద ఊరేగింపబడుతున్న అమ్మవారిని సేవించడం వారికి విచక్షణ జ్ఞానం బాగా పెరుగుతుంది. తద్వారా ధర్మాధర్మ వివేచన కలిగి సమాజ హితముగా ప్రవర్తిస్తారని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు. సూర్యచంద్రులు దివారాత్రములకు అధిపతిలో సూర్యుడు జగత్తుకు వెలుగు ప్రసాదిస్తూ అంధకారంలో కొట్టుమిట్టాడుతున్న జీవులను తరింప చేస్తాడు పగలంతా తమ విద్యుత్ ధర్మ నిర్వహణలో అలసియున్న జీవులకు చంద్రుని యొక్క వెన్నెల చల్లదనం స్వాంతన చేకూరుస్తూ గాఢనిద్రను అందించడమే గాక అలసట నివారించి శక్తిమంతులను చేస్తుంది. ఈ దివా రాత్రములకు అధిపతి సూర్యచంద్రులను నేత్రములుగా ధరించి సకల ప్రాణుల జీవన వ్యవహారాలను నియంత్రిస్తుంది. జగన్మాత ఈరోజు కార్యక్రమాలకు బాకరాజు చంద్రశేఖర రావు రాజశ్రీ దంపతులు ఉబయదాతలుగా వ్యవహరించారు.

# జర్నలిస్ట్‌పై దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

### అక్రమ ఇసుక దందాపై వార్తలు రాసినందుకే దాడులు



**బయ్యారం, మే 13 (నిఘా న్యూస్):** మహబూబాబాద్ జిల్లాలో ఇసుక మాఫియా పెట్రేగిపోతుంది. తాజాగా ఇసుక మాఫియా గురించి వార్త రాశాడనే అక్కసుతో మహబూబాబాద్ జిల్లా బయ్యారంకు చెందిన మాజీ నక్సల్ మూల్కూరి జగ్గన్న అలియాస్ సత్తి రెడ్డి అనే వ్యక్తి బయ్యారం మండల పత్రిక రిపోర్టర్ గా పని చేస్తున్న నాయిని ఇంద్ర రెడ్డిపై కత్రతో దాడి చేసి హత్య యత్నం చేయడాన్ని బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి ఖండించారు.లోకసభ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రం వద్ద విధుల్లో ఉన్న జర్నలిస్ట్ పై జరిగిన దాడిని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు ఖండించాలని ఆయన కోరారు.మాజీ నక్సల్ పేరుతో ఇసుక దందా చేస్తూన్న ఇతనిపై పోలీసులు హత్య యత్నం కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈమేరకు బయ్యారం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారు.సుప్రీం కోర్టు ఆదేశానుసారం దాడీ చేసిన నిందితుని నుండి 5లక్షల నష్టపరిహారం ఇప్పించాలని, బయ్యారం పోలీసులు పటిష్టంగా కేసు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేసారు.

## కొత్తపల్లిలో రికార్డ్ స్థాయిలో పోలింగ్



**కొత్తపల్లి, మే 13 (నిఘా న్యూస్)** మండల్ కేంద్రం సంగారెడ్డి జిల్లా గ్రామం కొత్తపల్లిలో రికార్డ్ స్థాయిలో పోలింగ్ శాతం నమోదు 91.5 శాతం అయినటువంటి గ్రామం కొత్తపల్లి రాంరెడ్డి పేటలో 84.3శాతం బాచేపల్లి 65 శాతం నిజాంపేట్ 70 శాతం దమర్చెరువు 68 శాతం మునుగేపల్లి 85 శాతం జరిగింది. ఎలాంటి అవాంఛనీయ ఘర్షణలు జరగకుండా వృద్ధులకు వికలాంగులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు.



హైదరాబాద్, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గాల్లో జరిగిన పోలింగ్ సరళిని,బందోబస్తు ను పరిశీలించిన పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి.

*-హైదరాబాద్, మే 13 (నిఘా న్యూస్):*



నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో సోమవారం ఓటు హక్కు వినియోగించుకున్న నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి.

*-నారాయణపేట, మే 13 (నిఘా న్యూస్):*

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**రాజేంద్రనగర్, మే 13 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ లో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు.ఉదయం నుండి సాయంత్రం వరకు నియోజకవర్గ వ్యాప్తంగా 54.53 శాతం పోలింగ్ జరిగిందని అధికారులు తెలిపారు. ఏక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశారు.పోలింగ్ సమయం ముగిశాక ఈవీఏం మేషన్ లను పోలీసుల భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్ లకు తరలించారు.

## పాలకుర్తిలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**పాలకుర్తి, మే 13 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది అన్ని నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉత్సాహంతో ఓటు వేశారు, తెలంగాణ లోని 17 పార్లమెంట్ నియోజక వర్గాల్లో సాయంత్రం 5 గంటల వరకు 61.16 శాతం పోలింగ్ నమోదైంది, పాలకుర్తి నియోజకవర్గంలో సాయంత్రం 5 గంటల వరకు 68.41శాతం పోలింగ్ నమోదు. అయిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## పోలింగ్ సరళిని పర్యవేక్షించిన బీజేఎంసి కమీషనర్




**రాజేంద్రనగర్, మే 13 (నిఘా న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియను బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సోమవారం పర్యవేక్షించారు. కార్పొరేషన్ పరిధిలోని హిమాయత్ సాగర్, దర్గా ఖాలిజ్ ఖాన్, బడ్లగూడ తదితర ప్రాంతాల్లోని వివిధ పోలింగ్ కేంద్రాలను స్వయంగా ఆయన సందర్శించారు.ఓటు వేయడానికి వస్తున్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు,సిబ్బందికి ఆయన దిశానిర్దేశం చేశారు.



పార్లమెంటు ఎన్నికలలో మడుపల్లి సి పి ఎస్ స్కూల్ పోలింగ్ స్టేషన్ నెంబర్ 161 నందు ఓటు హక్కును వినియోగించుకున్న 7వ వార్డు కౌన్సిలర్ మేడికొండ. కళ్యాణి కిరణ్ దంపతులు.

## తొలిసారి ఓటు వేశాను: సంయుక్త



**వైరా, మే 13 (నిఘా న్యూస్):** తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని పులి సంయుక్త తెలిపింది. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణపల్లి పాఠశాలలో యువత పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు .ఈ సందర్భంగా తొలిసారి ఓటు రావడంతో మొదటిసారి ఓటు వేసిన యువతి పులి సంయుక్త మాట్లాడుతూ ఎంతో సంతోషంగా ఉంది. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు అని అలాంటి ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి బాధ్యతని తెలిపింది.

## పోలింగ్ సిబ్బందిపై లాఠీఛార్జ్



**సంగారెడ్డి, మే 13 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్లో ఎన్నికల సిబ్బందిపై పోలీసులు లాఠీ ఝుళిపించారు. పోలింగ్ విధులు నిర్వర్తించిన తమకు రావాల్సిన డబ్బులకు తక్కువగా ఇస్తున్నారని టీచర్స్ ఆందోళన చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాగా దీన్ని ఉపాధ్యాయులు తీవ్రంగా ఖండిస్తున్నారు.

## హైదరాబాద్ బయల్దేరిన ఏపీ ఓటర్లు



**హైదరాబాద్, మే 13 (నిఘా న్యూస్):** ఏపీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు హైదరాబాద్ నుంచి సొంత ఊళ్లకు వెళ్లిన వారంతా తిరుగు పయనం అయ్యారు. దీంతో విజయవాడ-హైదరాబాద్ రహదారి వాహనాలతో రద్దీగా మారింది. పంతంగి టోల్ ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ప్రయాణికుల కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచారు.

## ఓటేసిన మాజీ మేయర్



**చర్లపల్లి, మే 13 (నిఘా న్యూస్):** చర్లపల్లి డివిజన్లోని ప్రగతి విద్యాలయ పాఠశాలలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు.

## కర్నూలు, కడప జిల్లాలో చెదురుమదురు ఘటనలు

### జమ్మలమడుగు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన కర్నూలు రేంజ్ డీఐజీ

**కడప,మే13(నిఘా న్యూస్):** వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు పోలింగ్ కేంద్రాన్ని కర్నూలు రేంజ్ డీఐజీ విజయరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కర్నూలు, కడప జిల్లాలో కొన్ని చెదురుమదురు ఘటనలు జరిగాయి. మైదుకూరులో తెదేపా ఏజెంట్లపై దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేస్తాం. పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర, రాష్ట్ర బలగాలు మోహరించాయి. కడప జిల్లాలో జరిగిన గొడవలపై ఆ జిల్లా ఎస్పీ పరిశీలిస్తున్నారు. తప్పు ఎవరు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసు బలగాలు మోహరించినా కొన్ని చోట్ల గొడవలు జరిగాయి. క్యాలైన్లలో జరిగిన గొడవల్లో పోలీసుల తప్పిదం ఉందని తేలితే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం. దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు చేస్తాం. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలి' అని డీఐజీ విజ్ఞప్తి చేశారు.

# ఏలూరులో వైసీపీ నేతల అరాచకం

- పోణంగి గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై దాడి
- పలుచోట్ల వైకాపా కార్యకర్తల దాడులు

**ఏలూరు, మే 13 (నిఘా న్యూస్):** సజావుగా సాగాల్సిన ఎన్నికల వేడుకను వైసీపీ నేతలు రసాభసాగా మార్చేస్తున్నారు. అధికార మదంతో పోలింగ్ బూతుల వద్ద రెచ్చిపోతున్నారు. తమ పార్టీకే ఓట్లు వేయాలంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేయడమే కాదు ఉద్దేశపూర్వకంగానే టీడీపీ కార్యకర్తలు, ఓటర్లు, రిపోర్టర్లపై దాడులకు తెగబడుతున్నారు. తాజాగా ఏలూరులోనూ వైసీపీ నేతల అరాచకం బయటపడింది. ఏలూరు శివారులోని పోణంగి గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై దాడి చేశారు. స్థానిక వైసీపీ నేత ఈ దారుణానికి ఒడిగట్టాడు. బయటి నుంచి ప్రత్యేకంగా గూండాలను తీసుకొచ్చి మరీ తెలుగుదేశం కార్యకర్తలను కొట్టించాడు. ఈ దాడిలో ఓ టీడీపీ కార్యకర్త పీక వద్ద తీవ్ర గాయం కావడంతో వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అటు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానిపురం స్వాతి సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జలీల్ ఖాన్ వర్గానికి, వైసీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. జలీల్ ఖాన్కు వ్యతిరేకంగా వైసీపీ నాయకులు నినాదాలు చేస్తూ ఆయనపై దాడికి దిగారు. ఈ పరిణామంతో తీవ్ర ఆగ్రహావేశాలకు గురైన జలీల్ ఖాన్ వర్గీయులు. వారిపై తిరగబడ్డారు. ఇదే సమయంలో వైసీపీ మద్దతుదారులు రోడ్డుపై బైఠాయించి గందరగోళ వాతావరణాన్ని సృష్టించింది. పోలీసులు రంగంలోకి దిగి స్వల్ప లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. మరోవైపు తిరుపతిలోని బ్రాహ్మణ కాల్వలోని పోలింగ్ బూత్ వద్ద వైసీపీ అభ్యర్థి మోహిత్ రెడ్డి రెచ్చిపోయారు. ఓ రిపోర్టర్పై దుర్భాషలాడుతూ.. ఆయన ఫోన్ తీసుకొని, నేలకేసి కొట్టి పగలకొట్టారు. పల్నాడు జిల్లాలోని ముప్పాళ్ళ మండలం మాదల పోలింగ్ బూత్ వద్ద కూడా వైసీపీ శ్రేణులు చెలరేగిపోయారు. ఎన్నికల నిబంధనల్ని అతిక్రమిస్తూ పోలింగ్ బూత్పై రాళ్లు రువ్వారు. స్థానిక ఓటర్లందరూ టీడీపీకి ఓట్లు వేస్తున్నారన్న విషయం తెలిసి ఆ అక్కసుతో వైసీపీ వాళ్లు రాళ్లు రువ్వారు. దీంతో టీడీపీ సానుభూతిపరులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ పరిణామంతో షాక్కు గురైన కొందరు ఆందోళన చెందారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అవ్వడంతో వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అటు పరిస్థితుల్ని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు.

# సచ్ఛీలురకే ఓటాయాలన్న అన్నా హజారే

**ముంబై, మే 13 (నిఘా న్యూస్):** అరవింద్ కేజ్రీవాల్ గురువు, సామాజిక కార్యకర్త అన్నా హజారే ఈరోజు ఆయన శిష్యుడిని టార్గెట్ చేశారు. ఒకప్పుడు అవినీతికి వ్యతిరేకంగా కలిసి పోరాడిన అన్నా హజారే మద్యం కుంభకోణంపై కేజ్రీవాల్పై విరుచుకుపడ్డారు. ఓటు వేసిన అనంతరం అన్నా హజారే ప్రజలకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. దేశ రాజకీయాలు తప్పుడు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా ప్రతి ఒక్కరూ సరైన అభ్యర్థిని ఎన్నుకోవాలని సూచించారు. తమ వెనుక ఈడీ ఉన్న వారిని ఎప్పుడూ ఎన్నుకోవద్దని అన్నారు.దేశం యొక్క 'కీ' ఓటర్ల చేతిలో ఉంది. ఈ కీని కుడి చేతుల్లోకి ఇచ్చి సరైన పద్ధతిలో ఎన్నుకోవాలని అన్నా హాజరే చెప్పారు. ఎవరి ఇమేజ్ పూర్తిగా క్లీన్గా ఉంటుందో అలాంటి అభ్యర్థులనే ఎంపిక చేయాలని సీనియర్ సామాజిక కార్యకర్త అన్నా హజారే అన్నారు. అంతేకాకుండా ఈడీ వెంటపడుతున్న వారిని కాకుండా సరైన అభ్యర్థులను ఎన్నుకోవాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండని ఆయన సూచించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్పై విమర్శలతో తీవ్రంగా విరుచుకుపడ్డ అన్నా హజారే.. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ పేరు పెట్టడాన్ని తాను తీవ్రంగా విమర్శిస్తున్నానని తెలిపారు. ఎందుకంటే అతను ఈ అవినీతికి పాల్పడ్డాడని.. అలాంటి వారిని మళ్లీ ఎన్నుకోవద్దని అన్నా హాజరే పేర్కొన్నారు. 2011లో లోక్పాల్ బిల్లు కోసం అన్నా హజారే చేపట్టిన అవినీతి వ్యతిరేక ఉద్యమంలో ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత కేజ్రీవాల్ కీలక పాత్ర పోషించడం గమనార్హం. అయితే, తర్వాత కేజ్రీవాల్ వేరే దారి పట్టి సొంత రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ తర్వాత ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి అరవింద్ కేజ్రీవాల్ తన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముఖ్యమంత్రి అయ్యారు. అప్పటి నుంచి అన్నా హజారే, సీఎం అరవింద్ కేజ్రీవాల్ దారులు వేరయ్యాయి. కాగా.. మద్యం కుంభకోణంపై అన్నా హజారే ఇప్పటికే కేజ్రీవాల్పై దాడి చేస్తూనే ఉన్నారు.

# సిఎం పదవి నుంచి తొలగించలేము

### కేజ్రీవాల్కు వ్యతిరేక పిటిషన్పై సుప్రీం వ్యాఖ్య

**న్యూఢిల్లీ, మే 13 (నిఘా న్యూస్)(నిఘా న్యూస్):** కేజ్రీవాల్ని ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించాలని వేసిన పిటిషన్ని సర్వోన్నత న్యాయస్థానం సోమవారం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో సీఎం కేజ్రీవాల్ని ఈడీ, సీబీఐ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఆయన ఇటీవలే బెయిల్పై బయటకి వచ్చారు. అయితే జైలు శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని పేర్కొంటూ కాంతి భాటీ అనే వ్యక్తి ఏప్రిల్లో ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్ విచారణకు హైకోర్టు నిరాకరించడంతో ఆయన సుప్రీం తలుపు తట్టారు. ఈ పిటిషన్పై జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. కేజ్రీవాల్ని సీఎం పదవి నుంచి తొలగించాలని అడిగే చట్టపరమైన హక్కు పిటిషనర్కి లేదని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. దీంతో కేజ్రీవాల్కి భారీ ఊరట లభించినట్లైంది.

# కన్నూరు జిల్లాలో బాంబు పేలుడు

### తప్పిన ప్రమాదంతో ఊపిరి పీల్చుకున్న జనం

**తిరువనంతపురం, మే 13 (నిఘా న్యూస్)(నిఘా న్యూస్):** రాజకీయ ఉద్రిక్తతల నడుమ కేరళలోని కన్నూరు జిల్లాలో సోమవారం ఉదయం బాంబు పేలుడు ఘటన అందర్నీ ఉలిక్కిపడేలా చేసింది. అయితే, ఈ పేలుడులో ఎవరూ గాయపడక పోవడంతో పోలీసు యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. చక్కరక్కాల్ సమీపంలోని బవొడె ప్రాంతంలో ఈ పేలుడు సంభవించిందని, ఆ సమయంలో అక్కడికి సమీపంలోనే పోలీసు సిబ్బంది మోహరించి ఉన్నట్టు అధికారులు తెలిపారు. వెంటనే అక్కడకు చేరుకున్న బాంబ్ స్క్వాడ్ గాలింపు చర్యలు చేపట్టిందని, బాంబు విసిరిందెవరనే విషయం ఇంకా నిర్ధారణ కాలేదని చెప్పారు. కాగా, పేలుడు పదార్థం ఐస్క్రీ బాల్ కంటైనర్ల రూపంలో ఉన్నట్టు పేరు వెల్లడించడానికి నిరాకరించిన పోలీసు అధికారులు తెలిపారు. ఆదివారం జరిగిన ఒక టెంపుల్ ఫెస్టివిల్ సందర్భంగా సీపీఎం, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణ తలెత్తిందని, ఈ క్రమంలో స్వల్ప తీవ్రతతో సోమవారం ఉదయం జరిగిన బాంబు పేలుడు కలకలం సృష్టించిందని చెబుతున్నారు. తాజా ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# మృతురాలి కుటుంబాన్ని ఆదుకుంటాం: కాంగ్రెస్



**ఉప్పల్, మే 13 (నిఘా న్యూస్)** భరత్ నగర్ ప్రాంతానికి చెందిన గట్టు విజయలక్ష్మి (65) ఓటు వేసేందుకు వచ్చి గుండెపోటుతో పోలింగ్ కేంద్రంలోనే కుప్పకూలింది. మరణించిన గట్టు విజయలక్ష్మి నివాసానికి సోమవారం సాయంత్రం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉండి అన్ని విధాల ఆదుకుంటామని పరమేశ్వర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు వెల్లడించారు. మరణించిన గట్టు విజయలక్ష్మి కుటుంబానికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల సహాయం అందేలా చూస్తానని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.



సత్తుపల్లి నారాయణపురంలో ఓటు హక్కును కుటుంబ సమేతంగా వినియోగించుకున్న తుంబూరు దయాకర్ రెడ్డి.

*–సత్తుపల్లి, మే 13 (నిఘా న్యూస్):*

## ఏలూరులో వైసీపీ నేతల అరాచకం

### పోణంగి గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై దాడి

### పలుచోట్ల వైకాపా కార్యకర్తల దాడులు

**ఏలూరు,మే13(నిఘా న్యూస్):** సజావుగా సాగాల్సిన ఎన్నికల వేడుకను వైసీపీ నేతలు రసాభసాగా మార్చేస్తున్నారు. అధికార మదంతో పోలింగ్ బూతుల వద్ద రెచ్చిపోతున్నారు. తమ పార్టీకే ఓట్లు వేయాలంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేయడమే కాదు.. ఉద్దేశపూర్వకంగానే టీడీపీ కార్యకర్తలు, ఓటర్లు, రిపోర్టర్లపై దాడులకు తెగబడుతున్నారు. తాజాగా ఏలూరులోనూ వైసీపీ నేతల అరాచకం బయటపడింది. ఏలూరు శివారులోని పోణంగి గ్రామంలో టీడీపీ కార్యకర్తలపై దాడి చేశారు. స్థానిక వైసీపీ నేత ఈ దారుణానికి ఒడిగట్టాడు. బయటి నుంచి ప్రత్యేకంగా గూండాలను తీసుకొచ్చి మరీ తెలుగుదేశం కార్యకర్తలను కొట్టించాడు. ఈ దాడిలో ఓ టీడీపీ కార్యకర్త పీక వద్ద తీవ్ర గాయం కావడంతో.. వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అటు.. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని భవానిపురం స్వాతి సెంటర్లో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత జలీల్ ఖాన్ వర్గానికి, వైసీపీ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. జలీల్ ఖాన్కు వ్యతిరేకంగా వైసీపీ నాయకులు నినాదాలు చేస్తూ.. ఆయనపై దాడికి దిగారు. ఈ పరిణామంతో తీవ్ర ఆగ్రహావేశాలకు గురైన జలీల్ ఖాన్ వర్గీయులు.. వారిపై తిరగబడ్డారు. ఇదే సమయంలో.. వైసీపీ మద్దతుదారులు రోడ్డుపై బైఠాయించి గందరగోళ వాతావరణాన్ని సృష్టించింది. పోలీసులు రంగంలోకి దిగి.. స్వల్ప లాఠీచార్జి చేసి చెదరగొట్టారు. మరోవైపు.. తిరుపతిలోని బ్రాహ్మణ కాల్వలోని పోలింగ్ బూత్ వద్ద వైసీపీ అభ్యర్థి మోహిత్ రెడ్డి రెచ్చిపోయారు. ఓ రిపోర్టర్పై దుర్భాషలాడుతూ.. ఆయన ఫోన్ తీసుకొని, నేలకేసి కొట్టి పగలకొట్టారు. పల్నాడు జిల్లాలోని ముప్పాళ్ళ మండలం మాదల పోలింగ్ బూత్ వద్ద కూడా వైసీపీ శ్రేణులు చెలరేగిపోయారు. ఎన్నికల నిబంధనల్ని అతిక్రమిస్తూ.. పోలింగ్ బూత్పై రాళ్లు రువ్వారు. స్థానిక ఓటర్లందరూ టీడీపీకి ఓట్లు వేస్తున్నారన్న విషయం తెలిసి.. ఆ అక్కసుతో వైసీపీ వాళ్లు రాళ్లు రువ్వారు. దీంతో టీడీపీ సానుభూతిపరులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ పరిణామంతో షాక్కు గురైన కొందరు.. ఆందోళన చెందారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అవ్వడంతో.. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అటు.. పరిస్థితుల్ని అదుపు చేసేందుకు పోలీసులు రంగంలోకి దిగారు.

## ఆధారాలు సరిపోల్చకుంటే ఎలా?

### ఎన్నికల సిబ్బందితో అర్వింద్ వాగ్వాదం

**నిజామాబాద్,మే13(నిఘా న్యూస్):** నిజామాబాద్లోని ఓ పోలింగ్ కేంద్రానికి వెళ్లిన బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్.. అక్కడ పోలింగ్ జరుగుతున్న సరళిని పర్యవేక్షించారు. ఈ క్రమంలోనే.. పోలింగ్ బూతులో పలువురు ముస్లిం మహిళలు ఓట్లు వేస్తుండగా.. అక్కడి వెళ్లి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఓటేసేందుకు వచ్చిన ముస్లిం మహిళల ముఖాలు, ఆధార్ కార్డులను సరిపోల్చకుండానే ఓటింగ్కు ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. డ్యూటీ చేస్తున్నారా.. టైంపాస్ చేస్తున్నారా అంటూ నిలదీశారు. వాళ్లు ఎ÷-లాబ్రం చేస్తున్నారని ఓటేయటానికి అనుమతిస్తారా అని ప్రశ్నించారు. అసలు వచ్చిన వ్యక్తి ఓటరా కాదా ఎలా తెలుస్తుందంటూ నిలదీశారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ల్ల÷దరాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత.. పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న క్రమంలో అక్కడున్న ముస్లిం మహిళలను బుర్ఖాలు తీసి ముఖాలు చూపించాలని.. ఆధార్ కార్డులు పరిశీలిస్తూ ఆరా తీశారు. మాధవీ లత తీరుపై ఎంఐఎం నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్న. నేపథ్యంలోనే.. నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కూడా పోలింగ్ సింబ్బందితో వాగ్వాదానికి దిగటం చర్చనీయాంశంగా మారింది.

## సర్వేలు చెప్పడం మానేశాను

### రాజకీయాల్లో ఉంటే ప్రజల నాడి పట్టేవాడిని

### విజయవాడలో ఓటేసిన లగడపాటి రాజగోపాల్

**విజయవాడ,మే13(నిఘా న్యూస్):** ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని ఓ పోలింగ్ బూత్లో ఆయన ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2019 నుంచి సర్వే ఫలితాలను చెప్పడం మానేశానన్నారు. ఇంతకు ముందు రాజకీయాల్లో ఉన్న సమయంలో ప్రజల నాడి తెలుసుకునేవాడినని.. ప్రస్తుతం తాను ఇప్పుడు రాజకీయాల్లో లేనన్నారు. మళ్లీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనేమీ లేదని స్పష్టం చేశారు. ఏపీలో ఎప్పుడూ లేనివిధంగా ఓటింగ్ బాగానే జరుగుతుందని చెప్పారు. మధ్యాహ్నం సమయంలో ఖాళీగా ఉంటుందని ఓటు వేసేందుకు వచ్చానన్నారు. కానీ, ఎక్కడ చూసినా జనాలు పోలింగ్ బూత్ల వద్ద బారులు తీరారని.. ఉత్తేజంగా జనం ఓటు వేసేందుకు ముందుకు వచ్చారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువైందని.. అలాంటి ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఎన్నికలతో హైదరాబాద్ ఖాళీ అయ్యిందని.. ప్రజలందరూ ఓట్లు వేయడానికి బస్సుల్లో, విమానాలు, రైళ్లలో వస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఎవరు గెలువబోతున్నారో తాను చెప్పలేనని.. జూన్ 4న అందరికీ తెలుస్తుందన్నారు. మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్కు ఆంధ్రా ఆక్టోపస్గా పేరున్నది. ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే విషయంపై ఆయన సర్వేలు నిర్వహించే.. వెల్లడిస్తుండేవారు. ఆయన సర్వే ఫలితాలపై రాజకీయ వర్గాలతో పాటు జనంలోనూ ఆసక్తి ఉండేది. అయితే, 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన సర్వే ఫలితాలు తారుమారయ్యాయి. ఆ తర్వాత ఆయన సర్వేలు నిర్వహించడం, ఫలితాలను వెల్లడించడం మానేరు. రాజకీయాలకు సైతం గుడ్బై చెప్పారు.

## బెంగాల్లో హింసాత్మకంగా పోలింగ్

### బీజేపీ అభ్యర్థి దిలీప్ ఘోష్ కాన్వాయ్పై రాళ్ల దాడి

**కోల్కతా,మే13(నిఘా న్యూస్):** లోక్సభ ఎన్నికల నాలుగో విడత పోలింగ్ సందర్భంగా పశ్చిమబెంగాల్లో భారీగా పోలింగ్ నమోదైనప్పటికీ పలు చోట్ల హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. బర్ధమాన్-దుర్గాపూర్ లోక్సభ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకోగా, కల్నా గేట్లో బీజేపీ అభ్యర్థి దిలీప్ ఘోష్ కాన్వాయ్పై రాళ్ల దాడి జరిగింది. ఈ దాడిలో పలు కార్లు ధ్వంసమయ్యాయి. పలు పిర్యాదులు రావడంతో పోలింగ్ కేంద్రానికి దిలీప్ ఘోష్ వెళ్తుండగా ఈ దాడి జరిగినట్టు చెబుతున్నారు. తృణమూల్ కాంగ్రెస్ మద్దతుదారులు ఆయన కారుని అడ్డుకుని, నిరసన తెలిపారు. 'గో బ్యాక్' అంటూ నినాదాలు తెలిపారు. బీజేపీ నేత కాన్వాయ్పై రాళ్లు విసరడంతో కొన్ని వాహనాలు సైతం దెబ్బతిన్నాయి. అల్లరిమూకను అదుపు చేసేందుకు పారామిలటరీ సిబ్బంది ప్రయత్నించగా, కొందరు వ్యక్తులు ఘోష్ కారుపై రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఘోష్ సెక్యూరిటీ సిబ్బంది ఒకరు గాయపడ్డారు. ఆయన వెంటనే పక్కనే ఉన్న ఓ మీడియా వాహనంలోకి చేరుకుని దాడి నుంచి బయటపడగా, రాళ్ల దాడిలో మీడియా కెమెరామెన్ కాలికి కూడా గాయమైనట్టు తెలిసింది. కాగా, దీనికి ముందు ఘోష్ మాట్లాడుతూ, పోలింగ్ ఏజెంట్లను బూత్లలోకి రాకుండా టీఎంసీ గూండాలు అడ్డుకుంటున్నారని ఆరోపించారు. తాను గ్రామాల్లోకి వెళ్లినప్పుడు కొందరు మహిళలు తాము ఓటు వేయగలమో లేదోనంటూ గోడు వెళ్లబోసుకున్నారని, టీఎంసీ గూండాలు ప్రిసైడింగ్ అధికారితో సహా ఏజెంట్లను కూడా పోలింగ్ బూత్లలోకి వెళ్లనీయడం లేదని చెప్పారు.

## ఉమ్మడి జిల్లాలో..

# ఓటర్ నాడిపై ఉత్కంఠ

● మెదక్‌లో 71 శాతం పోలింగ్ ● జహీరాబాద్ లో 72 శాతం పోలింగ్ ● గెలుపుపై ఎవరి అంచనాలు వారివే







**సంగారెడ్డి, మే 13 (నిఘా న్యూస్):** ఉమ్మడి జిల్లాల్లో పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తమ ఓటు హక్కును అధిక శాతం వినియోగించుకున్నారు. అభ్యర్థులు కాంగ్రె స్ పార్టీ ఎంపి అభ్యర్థి చిట్కూల్ నీలం మధు ముదిరాజ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. టతే ల్లాపూర్ లో బి అర్ ఎస్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి తన కుటు%శీ%బ అభ్యులతో కలసి ఓటు వేశారు. బిజెపి అభ్యర్థి రఘునందన్ రావ్ బొప్ప పూర్ లో ఓటు వేశారు. ఓట్ల కోసం ఉదయం నుంచే ప్రజలు పోలీ%శీ%గ్ కేంద్రాల వద్ద క్యులు కట్టి తమ ఓటు హక్కును వినియోగించు కొన్నారు. బిజెపి బిఅర్ ఎస్ కాంగ్రెస్ పార్టీల ఉచిత హామీల పై ఆసక్తిని ఓటరు చూపక పోవడం అందరిలో ఆలోచించేలా చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అరు హామీలు అమలు ప్రజల్లోకి తీసుకెళ్ళడంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతంతగానే చెప్పుకొను చున్నారు. బి అర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలపై పోకస్ పెట్టీ ప్రతి కార్నర్ మీటింగ్ లల్లో ఎల్ ఇ డి స్క్రీన్లుపై ముఖ్యమంత్రి అబద్ధాలని ప్రచారం చేసి ప్రజలను తమ వైపు తిప్పుకుంది. ఓటర్లలో ఆలోచనను పెంచింది. అవును అనే మాట అనిపించింది. బిఅర్ఎస్ పార్టీ నీటి ప్రాజెక్టులు, లిక్కర్ స్కాంలను మల్లన్న సాగర్ భూ బాధితులు బిఅర్ఎస్ అభ్యర్థి ఓట్లు చేయలేరని చర్చ అధికంగా ఉండటం తో బి అర్ ఎస్ పార్టీ నాయకులు సంశయం పడ్డారు. మోది మచ్చ లేని పాలన ప్రజలు అకర్షితులై బిజెపి అభ్యర్థి కి అధికంగా ఓట్లు వేశారని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. రామా మందిర నిర్మాణం దేశ వ్యాప్తంగా ఓటు బ్యాంక్ పెంచిందని భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థులు గెలుపు అవకాశాలు అధినకంగా ఉన్నాయని చెప్పు కొస్తున్నారు. సంక్షేమం పథకాల అమలు రెండు పార్టీ లకు సవాల్ గా మిగిలాయి. యువత అధికంగా బిజెపి వైపు మల్లడం అందరిలో ఆలోచనలు పెంచు తున్నాయి. ఏ పార్టీ లో చూసిన ఏముంది గర్వకారణం అందరిలో సంశయం తప్ప మరోటి లేదనేది సత్యంగా భావిస్తున్నారని తెలపుతుండటం విశేషం. ప్రజల నాడి కనిపెట్టడం కష్టంగా భావిస్తున్నారు. ఎవరి అంచనాలు వారివే అనే చెందంగా ఉన్నాయి. మెదక్ లో 71శాతం జహీరాబాద్ 72 శాతం పోలింగ్ జరుగడం అన్ని పార్టీల్లో చర్చకు దారితీస్తున్నాయి.





# ఓటేసిన మంత్రులు

## భట్టి, పొంగులేటి, తుమ్మల




**ఖమ్మం, మే 13(నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా జరిగింది.మంత్రులు తమ ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు.ఖమ్మం జిల్లా మధిరలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క,తన సతీమణి నందిని కుమారుడు విక్రమాదిత్య ఓటు హక్కును వినియోగించుకున్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తన సోదరుడు ప్రసాద్ రెడ్డి,జిల్లాలోని కల్లూరు మండలం నారాయణపురం గ్రామంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వరావు గొల్లగూడెం ఓటు హక్కును వేయించుకున్నారు.

# ఓటేసిన గవర్నర్ దంపతులు



**మలక్‌పేట్, మే 13(నిఘా న్యూస్):** మలక్ పేట్ మున్సిపల్ పరిధిలోని సలీం నగర్‌లో త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి దంపతులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా మలక్ పేట్ నియోజకవర్గ వ్యాప్తంగా సాయంత్రం నికి ఓటింగ్ శాతం 45.84 శాతం ఓటింగ్ నమోదు అయినట్లు అధికారులు వెల్లడించారు. పోలింగ్ బూత్ పరిధిలో ఓటర్లు క్యూ లైన్ లో వేచి ఉండి ఓట్లు వేశారు. ఓటింగ్ ప్రశాంతంగా ముగిసి నట్లు అధికారులు వెల్లడించారు.



కంటోన్మెంట్ శాసనసభ కాంగ్రెస్ ఎన్నికల సమన్వయకర్త కానుగంటి రాజు సోమవారం తన వార్డులో ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల గాలి ఏకపక్షంగా కాంగ్రెస్ వైపు ఉందని, మెజారిటీ స్థానాలలో కాంగ్రెస్ గెలుపు ఖాయం అని ఆయన ధీమా వ్యక్తపరిచారు. కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి భారీ మెజారిటీతో గెలవడం ఖాయం అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఎన్నికల సరళిని పరిశీలిస్తే బిఆర్ఎస్ పార్టీకి డిపాజిట్లు దక్కడం కష్టమేనని ఆయన వ్యాఖ్యానించారు.

- సికింద్రాబాద్, మే 13 (నిఘా న్యూస్):

## బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులకు

# డిపాజిట్ దక్కదు

**ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే కూనంనేని**



**చుంచుపల్లి, మే 13(నిఘా న్యూస్)(నిఘా న్యూస్):** చుంచుపల్లి మండల పరిధిలోని విద్యానగర్ ఈకే విద్యాలయంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ లో కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తన ఓటు హక్కును ఉపయోగించోకోగా, సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఓటు వేశారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గంలో తాజా మాజీ ప్రభుత్వాలైన బిఆర్ఎస్, బిజెపి తరుపున పోటీ చేసిన అభ్యర్థులకు డిపాజిట్ రావడం కూడా అనుమానమేనన్నారు. ఈ ఎమ్మెల్యే కూనంనేని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతో పాటు నాయుకులు ముత్యాల విశ్వనాథం, చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, వి.పూర్ణచందర్ రావు, ఏ సాయిబాబు భూక్యా దస్రు తదితరులు ఉన్నారు.




బర్కత్ పురా దీక్ష మోడల్ స్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న బిజెపి అభ్యర్థి కిషన్ రెడ్డి.



రాంనగర్ లోని పోలింగ్ బూత్ లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు, ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వివిఎస్ఎస్ ప్రభాకర్ కుటుంబ సభ్యులతో కలిసి రామంతపూర్ పబ్లిక్ స్కూల్ 287 పోలింగ్ బూత్ లో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

- రామంతపూర్, మే 13 (నిఘా న్యూస్):





# ఓటు వేసిన ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

**కుత్బుల్లాపూర్, మే 13 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభిపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్న ఎమ్మెల్సీ మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు శంభీపూర్ రాజు ఈ సంధర్భంగా శంభీపూరు రాజు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలందరూ ఏకమై ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ప్రతి ఓటర్ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచించారు.

## పోలింగ్ కేంద్రంలో...

# గుండెపోటుతో వృద్ధురాలి మృతి

**మృతురాలి కుటుంబానికి ప్రభుత్వ సాయం : పరమేశ్వర్ రెడ్డి**



**ఉప్పల్, మే 13 (నిఘా న్యూస్):** ఉప్పల్ భరత్ నగర్ ప్రాంతానికి చెందిన గట్టు విజయలక్ష్మి (65) ఓటు వేసేందుకు భరత్ నగర్ లోని ఆంధ్ర యువతి మండలి 349 పోలింగ్ బూత్ లో ఓటు వేయడానికి వచ్చి గుండెపోటుతో పోలింగ్ కేంద్రంలోనే కుప్పకూలింది. గమనించిన సిబ్బంది, విధి నిర్వహణలో ఉన్న పోలీసులు ఆమెను హుటాహుటిన చికిత్స నిమిత్తం సమీపంలోని టీ ఎక్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం విజయలక్ష్మిని పరిశీలించిన వైద్యులు గుండెపోటుతో మరణించిందని ధ్రువీకరించారు. కాగా చనిపోయిన వృద్ధురాలు కుటుంబాన్ని ఓదార్చిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



మోండా మార్కెట్ లోని ఇస్లామీయా హైస్కూల్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కు వినియోగించుకున్న సికింద్రాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి టి.పద్మారావు గౌడ్.



అశోక్ నగర్ లోని పోలింగ్ బూత్‌లో కుటుంబ సభ్యులతో కలిసి ఓటు హక్కును వినియోగించుకున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్

# ఓటు హక్కు వినియోగించుకున్న జానారెడ్డి

**నాగార్జునసాగర్, మే 13 (నిఘా న్యూస్)(నిఘా న్యూస్):** నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో 99వ బూతులో ఓటు హక్కు వినియోగించుకున్న నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూర్ రఘువీర్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి కుటుంబ సభ్యులు అనంతరం జానారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంఘం నియమ నిబంధనలతో ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకుని ఓటు శాతం పెంచాలని కోరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి తన ఓటు హక్కుని మధ్యాహ్నం వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రారంభంలో మందకోడిగా సాగిన 11గంటల తర్వాత ఊపందుకొని సాయంకాలం 6 గంటల వరకు దాదాపు 49 శాతం పోలింగ్ జరిగిందని ఎన్నికల అధికారులు తెలిపారు. నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీలో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగింది.



# రాత్రి వరకూ క్యూలో నిలిచిన ఓటర్లు



విశాఖ ఉత్తర నియోజకవర్గంలో పలు పోలింగ్ బూత్‌లో ఓటర్లు క్యూ కట్టారు. సోమవారం రాత్రి ఆరు గంటల లోపు క్యూలో ఉన్న వారందరికీ ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం ఉండడంతో తాటి చెట్ల పాలెం పోలింగ్ బూత్ 60లో వందలాదిమంది ఓటర్లు ఓటు వేసేందుకు బారులు తీరారు.ఉత్తర నియోజకవర్గంలో మహిళలు ఇంతలా ఓటు హక్కు వినియోగించుకోవడం ఇదే తొలిసారి.మహిళలు యువతీ యువకులు భారీగా తరలివచ్చారు.

- విశాఖపట్నం, మే 13 (నిఘా న్యూస్):

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com